


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 23 | నవంబర్ | 2025 | పేజీలు : 21


ఉప ఎన్నిక వచ్చినా పోటీ చేసేది

## కడియం శ్రీహరే





- ప్రజలు గెలిపించేది కడియం శ్రీహరినే
- పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించిందే కేసీఆర్
- వాళ్లు చేస్తే సంసారం ... వేరే వాళ్లు చేస్తే వ్యభిచారమా
- స్పీకర్ నిర్ణయం బట్టే తన నిర్ణయం ఉంటుంది
- స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డికి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ కి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కడియం

7 లో

కేటీపిపి మొదటి రెండవ దశలో నిలిచిపోయిన


## విద్యుత్ ఉత్పత్తి

బాయిలర్ ట్యూబుల లీకేజీ తో ప్లాంట్ల ను నిలిపివేసిన అధికారులు



8 లో

ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ




4 లో

# ఆలోచన అద్భుతం... ఆచరణ అస్తవ్యస్తం



- అవకాశం ఉన్న నిధుల కొరత
- సంవత్సర కాలంగా వేతనాలు రాక సిబ్బంది నరకయాతన
- ఉన్నత అధికారులు దృష్టి సారిస్తే.. దరిద్రం దూరమవుతుంది
- లక్నవరం ఏకో పార్క్, డీర్స్ రిహాబిడేషన్ సెంటర్ దుస్థితి

గోవిందరావుపేట, నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): రాష్ట్రం లోనే ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరం సరస్సు సమీపంలో అధికారులు దూర దృష్టితో 20 ఎకరాలలో మిగతా 6లో..

ముస్సిపల్ కార్మికుడి మృతితో

## కలెక్టరేట్ లో ఉద్రిక్తం

విధుల్లో భాగంగా చెట్టు నరుకుతూ కుప్పకూలిన కార్మికుడు

ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి

మృతదేహంతో కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన

కలెక్టరేట్ మీటింగ్ హాల్ అద్దాలు ధ్వంసం

పోలీసుల లాఠీ ఛార్జ్

కలెక్టర్ తో చర్చలు జరిపిన అనంతరం ఆందోళన విరమణ



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 22 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ కార్మికుడి మృతి ఉద్రిక్తత కు దారితీసింది. విధులు నిర్వహిస్తూ మున్సిపల్ కార్మికుడు మృతి చెందిన సంఘటన శనివారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణ కాలనీలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, మిగతా 2లో..



కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే

## ప్రభుత్వ లక్ష్యం

మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి... ఇంటింటికి ఇందిరమ్మ చీర

ఇందిరమ్మ ఉక్కు సంకల్పం ప్రతి మహిళలో ఉండాలి

ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలి: మంత్రి ధనసరి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్): ప్రజా ప్రభుత్వం రాష్ట్రం లోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని, ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతీ అని, మహిళలు వ్యాపార మిగతా 2లో..



డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆజాద్

ముగిసిన 30 ఏళ్ల ఆజాద్ అజ్ఞాత జీవితం

6 లో





డిసిసి అధ్యక్షులను ప్రకటించిన అధిష్టానం

6 లో





# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం



మొదటి పేజీ తరువాయి..

రంగంలో రాణించడానికి వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. శనివారం ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట తాడ్వాయి మండలాల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. లతో కలిసి మంత్రి సీతక్క మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ చేశారు. ములుగు మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 370 సంఘాలకు నలభై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల చెక్కను అందచేయడంతో పాటు 38 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపూర్ మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 195 సంఘాలకు ఇరువై ఆరు కోట్ల యాభై లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. వెంకటాపూర్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. అనంతరం గోవిందరావు పేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 283 సంఘాలకు ఇరువై తొమ్మిది కోట్ల ఎనభై ఆరు లక్షల యాభై వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం తాడ్వాయి మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 120 సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క అందచేశారు. అనంతరం తాడ్వాయి మండల పరిధిలోని 11 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాది ముభారక్ చెక్కులను మంత్రి అందచేశారు. ఈ సందర్భలాల్లో మంత్రి సీతక్క మాట్లాడుతూ మహిళ లేనిదే సృష్టి లేదని, మహిళలు ఎక్కడ పూజిస్తారో అక్కడ దేవతలు వెలుస్తారని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు వారిని గౌరవించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ ఫలాలను ప్రవేశ పెడుతున్నారని వివరించారు. మహిళా సంఘాల గ్రూపులోని ప్రతి మహిళను గుర్తించడానికి ప్రత్యేక చీరలను పంపిణీ చేస్తున్నామని, సిరిసిల్లలో నేత కార్మికులచే తయారు చేయించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మహిళలను ఆహ్వానించడానికి చీరే సారే తో ఆహ్వానం పలుకుతామని అదే తరహాలో సంఘంలో చేర్చడానికి చీరలతో ఆహ్వానం పలుకుతున్నామని తెలిపారు. రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులు 25 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, మహిళలు సంతోషంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని తెలిపారు. ఆకాశంలో సగభాగం మహిళలే ఉండగా మన నియోజకవర్గాలలో సైతం సగభాగం మహిళలు ఉన్నారని అన్నారు. తనకు సోదరులు ఎవరు లేరని నియోజకవర్గంలోని మహిళలు, పురుషులే అక్క చెల్లెల్ని అన్నదమ్ములని, నియోజకవర్గమే తన కుటుంబమని తెలిపారు. వచ్చే సంవత్సరం మార్చి 8వ తేదీ లోపు ప్రతి మహిళకు చీరలను అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సీతక్క సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర మహిళా శక్తి సంఘాలను బలోపేతం చేయాలని ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుంచి కోటి మంది మహిళల్ని కోటీశ్వరులను చేయాలని సంకల్పించుకున్నారని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలలో మొత్తం 67 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్నారని , రాబోయే రోజుల్లో సంఘాలలో కోటి మందిని పెంచి వారిని కోటీశ్వరులను చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించుకుందని అన్నారు. ప్రస్తుతం మహిళలు కాలంతో పోటీ పడడమే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధిలో ఉన్నత స్థానాలలో ఉన్నత అధికారులలో తమ ఉనికిని చాటుకుంటున్నారని అటెండర్ నుంచి కలెక్టర్ వరకు కూడా మహిళ అధికారులు పని చేస్తున్నారని అన్నారు. వార్డ్ మెంబర్ నుంచి మంత్రులుగా రాష్ట్రపతి వరకు మహిళలు చరిత్రను తిరగరాస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిర మహిళా శక్తి సంఘాల ద్వారా ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందని గతంలో మహిళలు కేవలం వంటింటికి మాత్రమే పరిమితమై ఉండేవారని వారిపై అనేక ఆంక్షలు ఉండేవని ప్రస్తుత కాలంలో మహిళలు అన్ని రంగాలలో ముందుకు పోవడమే కాక కోట్ల రూపాయలను వ్యాపారాలను కూడా నిర్వహిస్తున్నారని తెలంగాణలో ఒక మహిళా సంఘానికి గరిష్టంగా 20 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించి వారిని ఆర్థికంగా వ్యాపార రంగాలలో తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందని తెలిపారు. అనంతరం మీడియాతో



మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను గౌరవించాలి, మహిళల్ని కాపాడాలి, మహిళలను ఆర్థికంగా ఎదిగించే విధంగా సహాయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇన్సూరెన్సులు, వంటి అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘ సభ్యులను ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే విధంగా వారికి ప్రత్యేకంగా డ్రెస్ కోడ్ విధానాన్ని ఏర్పాటు చేశామని ఈ నేపథ్యంలోని గత సంవత్సరం నరకాలం పాటు సిరిసిల్ల నేత కార్మికులతో నేయించిన చీరాలను పంపిణీ చేయడం జరుగుతుందని దీని ద్వారా నేత కార్మికులకు కూడా ఉపాధి అందుతుందని అన్నారు. ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందని అదేవిధంగా మహిళా సంఘం సభ్యులకు అదే బస్సులకు యజమానులు కూడా చేసిందని, మహిళలకు పెట్రోల్ బంకులు ఇందిరా శక్తి క్యాంటీన్, వడ్డీ లేని రుణాలు, ఈవెంట్ మేనేజ్మెంట్ ఈ విధంగా సుమారుగా 20 నుంచి 25 రకాల వ్యాపారాలను మహిళలకు అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు.తెలంగాణలో చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని , ఒక కుటుంబంలో మహిళ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం సభ్యులు అందరూ సంతోషంగా ఉంటారని తెలంగాణ ప్రభుత్వం అందరి సంతోషాన్ని ఎల్లప్పుడూ కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి, పిఎస్ సి ఎస్ చైర్మన్లు సత్తి రెడ్డి, రాములు, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ఏపిడి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పైడాకుల అశోక్

**విధేయతకు మరోసారి దక్కిన అవకాశం**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా శ్రేణుల్లో సంబరాలు**



ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా మరోసారి పైడాకుల అశోక్ ను అధిష్టానం నియమించింది. కాంగ్రెస్ పార్టీ కి విధేయుడిగా.. మంత్రి సీతక్కకు ఆప్తుడిగా.. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ పైడాకుల అశోక్ నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొత్తవారికి అవకాశం ఇవ్వాలని పార్టీ నాయకత్వం భావించినప్పటికీ కాంగ్రెస్ పార్టీకి పైడాకుల అశోక్ చేసిన సేవలకు, విధేయతకు మరోసారి అవకాశం దక్కింది. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నలుగురు నేతలు పోటీ పడగా పైడాకుల అశోక్ ని మరోసారి అధ్యక్ష పదవి వరించడం పట్ల జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు శనివారం సంబరాలు జరుపుకున్నారు. శనివారం రాత్రివేళ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీ, పార్లమెంట్ సభ్యులు కె సి వేణుగోపాల్ డిసిసి అధ్యక్షులు జాబితా విడుదల చేశారు. ఇందులో పైడాకుల అశోక్ కు మరోసారి పట్టం కట్టడం కాంగ్రెస్ పార్టీ నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఏది ఏమైనా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సైతం కార్యకర్తలకు అండగా ఉంటూ మంత్రి సీతక్కకు విధేయుడుగా, ఆపదలో ఉన్న కార్యకర్తలకు అండగా, మంచి నాయకుడిగా పేరు దక్కించుకోవడం వల్లే మరోసారి పైడాకుల అశోక్ కు డిసిసి పీఠం దక్కింది.

## మున్సిపల్ కార్మికుడి మృతితో కలెక్టరేట్ లో ఉద్రిక్తం

మొదటి పేజీ తరువాయి..

ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారంభూపాలపల్లి మున్సిపాలిటీలోనీ కృష్ణ కాలనీలో 6 ఇంక్లైన్ రోడ్ సమీపంలో శనివారం విధులు నిర్వహిస్తున్న బొల్లి రాజయ్య (45) అనే మున్సిపల్ కార్మికుడు విధులలో భాగంగా చెట్టు నరుకుతూ కుప్పకూలి పడిపోయినట్లు తెలిపారు విషయం తెలుసుకున్న తోటి కార్మికులు రాజయ్యను ఆటోలో జిల్లా ప్రధాన ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతి చెందినట్లు తెలిపారని వెల్లడించారు.కార్మికుడు రాజయ్య మృతి చెందిన విషయం తెలుసుకున్న బంధువులు కార్మికులు, సిపిఐ ఎం, సిపిఐ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్కసారిగా మృతదేహంతో కలెక్టర్ కార్యాలయం లోకి దూసుకొచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. కలెక్టరేట్ లోకి వచ్చిన ఆందోళనకారులు కలెక్టరేట్ లోని సమావేశ మందిరం అద్దాలను ధ్వంసం చేసినట్లు పోలీసులు తెలిపారు.

**లాఠీ చార్జ్ చేసిన పోలీసులు...**

మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ మృతదేహంతో కలెక్టరేట్ కార్యాలయంలోకి మున్సిపల్ కార్మికులు, మృతుని బంధువులు చొచ్చుకొని వచ్చారు.కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ అద్దాలను ధ్వంసం చేశారుఆందోళనకారులను నిలువరించేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేశారు.

**కలెక్టరేట్ ఎదుట ధర్నా.**

విధుల్లో భాగంగా చెట్టు నరుకుతూ కుప్పకూలి అకస్మాత్తుగా మృతి చెందిన రాజయ్య మృతదేహంతో కుటుంబ సభ్యులు, బంధువులు, కార్మికులు, సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



కుడుదల వెంకటేష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొత్తూరి రవీందర్, లతోపాటు ప్రజాసంఘాల నాయకులు కలెక్టరేట్ ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. విధులలో భాగంగా మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**కలెక్టర్ హామీతో ఆందోళన విరమణ.**

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డిఎస్పి సంపత్ రావు చర్చలు జరిపి లేబర్ ఆక్ట్ ప్రకారం మృతుని కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.







## మల్లంపల్లి మండలానికి

# సీతక్క ఒక కల్పవృక్షం

**రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం**

**కోటి 50 లక్షలతో నూతన ఎంపీడీవో ఆఫీసు మంజూరు**

**త్వరలో మండల పోలీస్ స్టేషన్ ఏర్పాటు**

**మరియు శాశ్వత నిర్మాణం**

**మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతోనే మల్లంపల్లి అభివృద్ధి**

**మల్లంపల్లి మండలం పట్ల చిత్తశుద్ధి లేని బీఆర్ఎస్ జిల్లా**

**నాయకులకు విమర్శించడానికి సిగ్గుండాలి**

**మల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు**

జెడిమల్లంపల్లి, నవంబర్ 22 ( మేజర్ న్యూస్ సూర్య): మల్లంపల్లి మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ల్యాద శ్యామారావు ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలోమల్లంపల్లి మండల సాధన సమితి అధ్యక్షుడు గోల్కొండ రాజు మాట్లాడుతూ రాష్టంలో స్థానిక ఎన్నికలు జరగనున్న ఈ సమయంలోకొంతమంది బిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్లంపల్లిలో సమావేశాలు పెట్టి మల్లంపల్లి మండలం గురించిమంత్రి సీతక్క గారి గురించి మాట్లాడటం విడ్డూరమ్మన్నారు. టిఆర్ఎస్ నాయకులకు ఆ పాటి చిత్తశుద్ధి మల్లంపల్లి మండలం పట్ల ఉండి ఉంటే గతంలో పదేళ్ల బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఈ మండలాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేక పోయారన్నారు. మరోవైపుదివంగత నేత కుసుమ జగదీష్మండల ఏర్పాటు కోసం ప్రయత్నించిమా నసిక వేదన కు గురయ్యా రని, ఆ సమయంలోమీ చిత్త శుద్ధి ఏమైందని ప్రశ్నించారు.మల్లంపల్లి మండలం ఏర్పాటు చేయాలనీ మల్లంపల్లి మండల సాధన సమితి వేదికగాఅనేక రూపాల్లో ఉద్యమం తీవ్ర రూపం దాల్చినప్పుడు, సబ్బండ వర్గాల జేఏసీ ఉద్యమందాటికి తట్టుకోలేక, మండలం ఇవ్వకపోతే ఈ ప్రాంతంలో పార్టీ మనుగడ కష్టమనే పరిస్థితికి బిఆర్ఎస్ పార్టీని మండల ఉద్యమాలు తీసుకొచ్చాయనితప్పని పరిస్థితుల్లో చివరికి ఎలక్షన్ల ముందుమండల గెజిట్ విడుదల చేశారన్నారు.ఇదే మంత్రి సీతక్క గారుమేము మండలం కోసంఉద్యమం చేస్తుంటే ఇచ్చిన మాట ప్రకారం శాసనసభలో జీరో అవర్ లోమల్లంపల్లి మండలం గురించి ప్రస్తావించింది ప్రశ్నించింది. ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉంది. ప్రభుత్వం ఏర్పడ్డాక మంత్రి సీతక్క గారుఇచ్చిన మాట ప్రకారం మండలం పట్ల అమితమైన చిత శుద్ధితోగెజిట్లో ఉన్న సమస్యల పరంపరాలన్నిటిని తొలగించి పూర్తి మండలాన్ని ఏర్పాటు చేసింది. ఈూ, ఎంపీడీఓ కార్యాలయాలను ప్రారంభించింది. అయితే మండలమై సంవత్సరం కావొస్తుంది.ఇంకా ఏర్పడాల్సిన మండల కార్యాలయాల గురించి మేము అడిగినప్పుడువాటన్నిటి పట్లమంత్రి సీతక్క గారు స్పందిస్తూ ఏ రకంగా మండలాన్ని ఏర్పాటు చేసానోఅదే రకంగా త్వరలో పోలీస్ స్టేషన్ విద్య వైద్య మండల్ ఆఫీస్ లన్ని ఏర్పాటు చేసిపూర్తిస్థాయి అధికారులను నియమించేవిధంగా ఏర్పాటు చేస్తున్నానని



చెప్పారన్నారు. ఈ సందర్భంగా మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ల్యాద శ్యామారావు మాట్లాడుతూ మంత్రి సీతక్క గారి ప్రతి ఒక్క చొరవతోనే మల్లంపల్లి మండలం ఏర్పడిందని, రెండు కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మానానికి నిధులు మంజూరు చేయడం, కోటి 50 లక్షలతో నూతన ఎంపీడీవో ఆఫీసు మంజూరు తో పాటు త్వరలో మండల పోలీస్ స్టేషన్ ఏర్పాటు మరియు శాశ్వత నిర్మాణం తో పాటు పలు అభివృద్ధి పనులకు కోట్ల రూపాయలను విడుదల చేస్తానని మాటిచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయిమల్లంపల్లి మండలం గురించి మాట్లాడే నైతిక హక్కు, టిఆర్ఎస్ నాయకులకు లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చెరుకుపల్లి శ్రీకాంత్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనమా వేణు,చిట్టి రెడ్డి రామ్ రెడ్డివనమ శ్రీనివాస్ , మూల గణేష్ రెడ్డి, కాగితోజు దేవేందర్, గొర్రె కుమార్, నాగుల శ్రీకాంత్, క్లాసిక్ రవి, తాళ్ల పెల్లి సాంబయ్య, అయితే బద్రి, అంగరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యా పడొద్దు అండగా ఉంటాం

**దశదిన కర్మకు ఆర్థిక సహాయం**

**జాతీయబీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా**

**ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు**

**వెంకటాపురం మండల జాతీయ బిసి**

**సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్**

ములుగు నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిధిలో వీరభద్రవరం గ్రామం లోని గత పది సంవత్సరముల నుండికిడ్నీవ్యాధితో బాధపడుతు మూడు రోజుల క్రితం చనిపోయిన ఇర్ప హరీష్ నిరుపేద ఎస్ టి కుటుంబనికి.దిశ దిన కర్మలకు కుటుంబానికి సహాయం చేయటము జరిగింది. గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు, వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద 3000 వేల రూపాయలు. 25 కేజీ ల రైస్ బ్యాగ్ అందజేయటము జరిగింది. నీరుపేద కుటుంబాలకు గ్రామస్తులందరు ఆర్థికపరంగా అండగా నిలవాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు.సోలం సుధాకర్, సొలం ఓంపతి .పోడెం సురేష్. మాటూరి వెంకటేష్. సొలం సతీష్. మాటూరి వెంకటేష్. బంద రాము. గగ్గురి రమేష్. బట్ట నారాయణ. దర్రాజు దామోదర్.బట్ట శేఖర్. సొలం



చంటి. పూణెం రాజేష్. బట్ట నాగేస్. బట్ట శ్రీనివాసరావు. కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సొలం సతీష్, పుణ్యం లక్ష్మణరావు. బంద రాములు, పొనగంటి కృష్ణారావు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు.దర్రాజు గురుమూర్తి. చిదేం ఋషుశ్వర్రావు. మడకం నాని.మంచెర్ల నరేష.బట్ట పురుషోత్తం. బంద రవి.ఎక్కిబోయిన సాయి కిరణ్. చారి. కొప్పుల ప్రసాద్.మంచర్ల అబ్బరాజు. కుంట సందీప్. బంధ సాంబం. కుంట సంపత్. కొంగురి శాసంత్. కంటం ప్రణయ్. లంజపల్లి చంటిబాబు. గుద్దేటి చరణ్.ఇండ్ల శివకుమార్. గద్దల ధనుంజయ్. కట్టం అభిషేక్. గుద్దేటి అరుణ్. మంచర్ల పురుషోత్తం. మాంచెర్ల రాంబాబు. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.



## సత్య సాయి విశ్వ సేవకుడు

**కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్**



వరంగల్ లీగల్ నవంబర్ 22: మేజర్ న్యూస్ (సూర్య) సత్య సాయి విశ్వసేవకుడని వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సేల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ అన్నారు.సత్య సాయి శత జయంతి సందర్భంగా శివనగర్ సత్యసాయి భజన మండలి అద్వర్యం లో శనివారం పూజలు నిర్వహించి, కేక్ కట్ చేశారు. అనంతరం కార్యక్రమ ముఖ్య అతిధి శామంతుల శ్రీనివాస్ మాట్లాడుతూ సత్య సాయి సేవలను, ప్రేమ తత్వాన్ని, విశ్వ వ్యాప్తం చేశారని సత్యసాయి సేవలను కొనియాడారు. మానవత్వం,దయ, ప్రేమ,ప్రతి వ్యక్తి కలిగి ఉండాలని బోధించారాని గుర్తు చేశారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు, చీరలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమం లో తోట సంపత్ కుమార్, మనోజ్ కుమార్ గౌడ్, రాంచంద్ర రెడ్డి, కుమార్,వరలక్ష్మి, రజని, ఉషశ్రీ, జయ, రమ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఏసిఎల్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో

## రైతు అవగాహన సదస్సు



కన్నాయిగూడెం, నవంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): ప్రముఖ పురుగు మందుల కంపెనీ నాగార్జున ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ముప్పనపల్లి గ్రామం లో మిరప పంటలో వచ్చు పురుగు మరియు తెగుళ్ల పై రైతులకు శనివారం రోజున అవగాహన సదస్సు నిర్వహించారు.ఇందులో వారి ఉత్పత్తులు అయిన అటానిక్ , ఇండెక్స్ ,ఆస్కార్ మరియు బుషి ల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ తిరుపతి,డెవలప్మెంట్ మేనేజర్ వినీత్ రెడ్డి సేల్స్ ఆఫీసర్ రఘుపతి మరియు నాగార్జున డీలర్ అబ్బు సతీష్ పాల్గొని రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ముప్పనపల్లి, గుర్రేవుల,బుట్టాయిగూడెం మరియు చింతగూడెం గ్రామాలకు చెందిన రైతులు 150 మంది పాల్గొన్నారు.

## గణపురం మండల సర్పంచ్ రిజర్వేషన్లు ఇవే

## పెరిగిన జనరల్ స్థానాలు




గణపురం రూరల్, నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: గణ పురం మండలంలో గ్రామపంచాయతీల రిజర్వేషన్లు శనివారం ఖరార య్యాయి. ప్రకటించిన స్థానాల్లో ఈసారి జనరల్ స్థానాలు పెరగగా మహిళల ప్రాతినిధ్యం పెరిగింది. మొత్తం 17 గ్రామపంచాయతీలకు గాను గణపురం, చెల్పూర్, కొండాపూర్ నగరంపల్లి జనరల్ మహిళ, బసవరాజు పల్లి బుద్ధారం బిసి మహిళలకు ఎంపికయ్యాయి. కర్కపల్లి ఎస్సీ మహిళ బుర్రకాయల గూడెం గొల్లపల్లి లక్ష్మారెడ్డి పల్లి మైలారం జనరల్ స్థానాలు పరశురాంపల్లి జనరల్ స్థానాలు వెంకటేశ్వర్ల పల్లి ధర్మారావుపేట బీసీ జనరల్ స్థానాలు గాంధీనగర్, అప్పయ్య పల్లి ఎస్సీ జనరల్ స్థానాలు సీతారాంపురం ఎస్టీ జనరల్ కు కేటాయించారు.



## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 22 మేజర్ న్యూస్: చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ వేగవంతం చేయాలని పురోగతిపై ప్రతివారం సమగ్ర నివేదిక అందజేయాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పంట కాలువలకు భూసేకరణ, ఎంజాయ్మెంట్ సర్వే ప్రగతిపై శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, మెగా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంట కాలువల నిర్మాణానికి ఎంత భూమి అవసరం ఉంది, ఎంత మంది రైతుల భూములు కోల్పోతున్నారు, ఎన్ని ఎకరాలు అవసరం అవుతుందనే అంశాలపై సమగ్రంగా వివరించారు. సర్వేలో ప్రభావిత గ్రామాలు, సర్వే నంబర్లు, రైతుల వారీగా భూ వివరాలు, పంటల సాగుపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పంట కాలువల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా సాగేందుకు, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎస్డీసి రమేష్, ఇరిగేషన్, మహదేవపూర్, కాటారం, మల్హర్, మహా ముత్తారం మండలాల తహసీల్దార్లు, మెగా కంపెనీ అధికారులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

### 120 మహిళా సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల చెక్కు పంపిణీ: మంత్రి సీతక్క

తాడ్వాయి నవంబర్ 22మేజర్ న్యూస్ సూర్య : కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు.శనివారం మండలం లోని రైతు వేదికలో మండల పరిధిలోని మహిళా సంఘాలకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ





చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 120 సంఘాలకు ఎనిమిది కోట్ల రూపాయల ఋణాల పంపిణీ చెక్కను మంత్రి సీతక్క చేతుల మీదుగా అందచేశారు.అనంతరం 11మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, తాహసిల్దార్ సురేష్ బాబు, మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మాజీ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లచ్చు పటేల్, మాజీ సర్పంచ్ సునీల్ దొర,మహిళా సంఘాల సభ్యులు, కళ్యాణ లక్ష్మీ/షాది ముబారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని వర్చువల్ గా ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ


### ఎంపీ కడియం కావ్య, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఆప్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డిలతో కలిసి మహిళ సంఘాల సభ్యులకు చీరల పంపిణీ



వరంగల్, నవంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండలోని డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం శనివారంఘనంగా నిర్వహించారు.మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం చేపట్టిన 'మహిళల ఉన్నతి – తెలంగాణ ప్రగతి'' కార్యక్రమంలో భాగంగా పంపిణీ చేశారు.పండుగ సందడి వాతావరణం లో మహిళలు హర్షాతిరేకాలతో కార్యక్రమం సాగింది. హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అటవీ పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొనగా, హన్మకొండ డిసిసిబి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఆప్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డిలు మహిళ సంఘాల సభ్యులకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన అద్భుతమైన రంగు తో చీరలు తయారు చేయించినందుకు మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. సమ్మక్క సారలమ్మ త్యాగలగడ్డ ఓరుగల్లు అని, మహిళలు అనుకున్నది సాధిస్తారని అన్నారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు. మహిళల ధైర్యం నాయకత్వం పట్టుదల దేశాభివృద్ధికి కీలకమని అన్నారు.మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ స్వయం సహాయక కార్యక్రమాలు మహిళలను మరింత శక్తివంతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి సంకల్ప దిశగా సాగుతున్నదని స్పష్టం చేశారు.ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులు నిర్వహించుకొనేలా ప్రోత్సహించామని, ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలను యజమానులుగా చేశామని, వడ్డి లేని ఋణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ,మహిళల సంక్షేమంతో పాటు ఆర్థిక ఉన్నతి కలిగించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆడబిడ్డల పేరుతోనే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు. రాజకీయాల్లో మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను



చేయాలని లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరపున సారె పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణిచేస్తున్నామన్నారు.మొదటి విడతలో గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే మార్చి నెలలో రెండవ విడతలో పట్టణ ప్రాంతం మున్సిపాలిటీలోని 35 లక్షల మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తామన్నారు. మహిళా సంఘాల్లో సభ్యత్వం లేని మహిళలను సంఘాల్లో చేర్పించాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు 18 ఏళ్ల నిండిన దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రతి మహిళకు చీర అందించాలని మంత్రి కోరారు. ఏలాంటి వివాదాలకు తావు లేకుండా పారదర్శకంగా పంపిణీకు ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను సూచించారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారు మాట్లాడుతూ దేశ ప్రగతి మహిళల అభివృద్ధిపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ మహిళల పేరు మీదనే అమలు చేయడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగానే మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలు అందించడమే కాకుండా మహిళలను పారిశ్రామిక వేత్తలు తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్లు, ఆర్టీసీ బస్సులు, చిన్న మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. ప్రతీ రంగంలో మహిళలను భాగస్వాములను చేస్తూ మహిళను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి మహిళలకు అండగా నిలుస్తున్నారని వెల్లడించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన చేసుకుంటూ ముందుకెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. తాము నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మొక్కవోని ధైర్యం తో ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తున్నామన్నారు. ఆకాశ రంగును నేలకు దించుతూ మహిళలకు నీలి రంగు చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని షెడ్యూల్ ఖరారు చేసి, ప్రతీ ఇంటికీ వెళ్లి బొట్టు పెట్టి చీర సారె అందించడం జరుగుతుందని, ఎలాంటి వివాదాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. నియోజక వర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని నిర్వహించి, పారదర్శకంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలోఇప్పటివరకు 1,24,416 మంది సభ్యులు ఉన్నారని, మరో కొత్తగా 42 వేల మంది సభ్యులను చేర్పించడం జరుగుతుందని, వారికి కూడా చీరల పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ చీరల స్వర్గం అనేది ఎక్కడున్న నేలపైకి దించుదాం అనే ప్రార్థన గీతాన్ని పోలిన విధంగా ఈ చీరలను తయారు చేయించడం జరిగిందని,దీనిని డిజైన్ చేసిన అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ,పంచాయతీరాజ్ నీటిపారుదల శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, హైండ్లు టెక్స్టైల్ టెక్స్టైల్ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర్ రావులు నీలి రంగు రావి ఆకు పవిత్రతకు పట్టుదలకు నిదర్శనంగా ఇందిరమ్మ చీరలునున్నాయని, అదే స్ఫూర్తి తో మహిళా సంఘాలు ముందుకు వెళ్ళాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్డీవో రామిరెడ్డి, డిఆర్డీఓ, సెర్ప్ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలి



### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**ధర్మసాగర్ వేలేరు మండలాలకు చెందిన మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎంపీ కడియం కావ్య, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**





ధర్మసాగర్ రూరల్, నవంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: మహిళలు విభిన్న రంగాల్లో రాణిస్తూ ఆర్థిక అభివృద్ధిని సాధించాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుస్మిత గార్డెన్ లో ధర్మసాగర్, వేలేరు మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, ఆరోగ్యంగా బాగుండాలని పేర్కొన్నారు. మహిళా సాధికారత లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు పెట్రోల్ బంకులు, దాదాపు 150 బస్సులను మహిళలకు కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా సోలార్ పవర్ ప్లాంట్ లు కూడా మహిళలకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, కుట్టు కేంద్రాల మహిళలకు ఉపాధి అవకాశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను భాగస్వామ్యం చేస్తున్నారని పేర్కొన్నారు . మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే రాష్ట్రం ప్రగతి సాధిస్తుందన్నారు. మహిళలు విభిన్న రంగాల్లో ప్రథమంగా నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలు చాలా బాగున్నాయని, తనకు ఒక చీరను అందిస్తే మరొక ప్రోగ్రాం కు ధరించి వస్తానని అన్నారు. ఆకాశం రంగును ప్రతిబింబించే విధంగా చీరలను నీలం రంగుతో ఎంతో ప్రణాళికతో తయారు చేయించారని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం సంతోషకరంగా ఉందన్నారు. స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి చేయూతనందిస్తోం దన్నారు. ఇందిరమ్మ చీరలు మహిళలు మెచ్చే విధంగా ఉన్నాయన్నారు. పట్టు చీరల మాదిరిగా ఇందిరమ్మ చీరలు ఉన్నాయని అన్నారు. గతంలో పంపిణీ చేసిన చీరలు ఇలా ఉండేవి కావని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సన్న బియ్యం పంపిణీ, తదితర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఒక్కో మండలంలోని మహిళా సమాఖ్య ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా బస్సును కొనుగోలు చేసి ఇచ్చామని, వాటి ద్వారా మహిళా సమాఖ్యలు ఆర్థికాభివృద్ధిలో నిలుస్తున్నాయన్నారు. వేలేరు మండల సమాఖ్యకు బస్సును కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. మహిళా శక్తి కార్యక్రమాల కింద వేలేరు, ధర్మసాగర్ మండలాలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అభివృద్ధిలో మండలాలను ముందువరుసలో నిలపాలన్నారు. మండలాల్లోని అన్ని గ్రామాలలో ఇంటింటికి చీర చేరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో ముందుండాలనే ఉద్దేశంతో సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీ బస్సుల కేటాయింపు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ లో భాగస్వామ్యం చేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధిని సాధించి రాష్ట్ర ప్రగతికి తోడ్పాటు అందించాలన్నారు. జిల్లా సమైక్య ఆధ్వర్యంలో జిల్లాలోనే ధర్మసాగర్ లో సెరికల్చర్ యూనిట్ ను త్వరలోనే ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. మహిళలే వాటి నిర్వహణ చేస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని మరిన్ని మండలాల్లోనూ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అన్ని రంగాలలో మహిళలు రాణించాలని సూచించారు. ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల ప్రతినిధులకు ఇందిరమ్మ చీరలను ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, తహసిల్దార్లు సదానందం, కోమి, ఎంపీడీవోలు అనిల్ కుమార్, లక్ష్మీ ప్రసన్న, ఇతర అధికారులతో పాటు ధర్మసాగర్ వేలేరు మండలాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించెలా కృషి చేయాలి



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 22 మేజర్ న్యూస్: పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో 10వ తరగతి ఫలితాలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు నమోదు, యుడైస్, ఆధార్, అపార్ జారీ, పాఠశాలల్లో సౌకర్యాల కల్పన తదితర అంశాలపై మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరం జిల్లా 93.55 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రగతిని మెరుగుపరచడానికి ప్రతి పాఠశాలలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల ముఖ గుర్తింపు హాజరు ప్రస్తుతం 68.30 శాతం మాత్రమే ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హాజరు తక్కువగా ఉంటే విద్యార్థుల హాజరు ఎలా పెరుగుతుందని ప్రశ్నించారు.విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు 62 శాతంగా ఉండటంతో, దీన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. క్లస్టర్ స్థాయి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించి, వివరాలను తప్పనిసరిగా పోర్టల్లో నమోదు చేయాలని సూచించారు. గత నెల జరిగిన సమావేశంలో 32 పాఠశాలల్లో జీరో ఎన్రోల్మెంట్ ఉందని, ప్రస్తుతం వాటికి అదనంగా 7 పెరిగి 39 అయ్యాయని పేర్కొంటూ, తగ్గాల్సిన సంఖ్య పెరగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపట్టిన 943 పనులకు 634 పనులు పూర్తి అయ్యాయని, సంవత్సరంన్నర కాలం గడిచినా ఇంకా ఎందుకు పెండింగ్ ఉన్నాయని సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తెచ్చి నెల రోజుల్లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనంగా ఏఐ లాబ్స్ ఏర్పాటుకు ప్రతి పాదనలు ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు- కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క



వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలోని రైతు వేదిక లో వెంకటాపూర్ మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,మార్కెట్ కమిటి చైర్మన్ రేగ కళ్యాణి,ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలిసి శనివారం ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 195 సంఘాలకు రూ.26 కోట్ల 50లక్షల రూపాయల ఋణాల పంపిణీ చెక్కును సీతక్కఅందచేశారు. అనంతరం మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ/ షాదీ ముభారక్ చెక్కులను మంత్రి చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీనివాసరావు,ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, కళ్యాణ లక్ష్మీ/షాదీ ముభారక్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆలోచన అద్భుతం.. ఆచరణ అస్తవ్యస్తం...



**అవకాశం ఉన్న నిధుల కొరత**

**సంవత్సర కాలంగా వేతనాలు రాక సిబ్బంది నరకయాతన**

**ఉన్నత అధికారులు**

**దృష్టి సారిస్తే.. దరిద్రం దూరమవుతుంది**

**లక్నవరం ఏకో పార్క్, డీర్స్ రిహాబిడేషన్ సెంటర్ దుస్థితి**

**ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయాలని పర్యాటకుల వేడుకోలు**





మొదటి పేజీ తరువాయి..

డీర్స్ రిహాబిడేషన్ సెంటర్, లక్నవరం ఎకో పార్కును ఏర్పాటు చేశారు. 20 ఎకరాల విస్తీర్ణంలో 2019 సంవత్సరంలో ఫిబ్రవరి 23న సుమారు 40 జింకలను ఏర్పాటు చేసి వాటి సంరక్షణ, పునరుత్పత్తి పెంపొందించేందుకు ఐదుగురు సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే నిత్యం లక్నవరం తరలివచ్చే పర్యాటకులను ఆకర్షించేందుకు లక్నవరం ఏకోపార్క్ పేరుతో ఇందులో కొంత ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అప్పటి ఎంపీ సీతారాం నాయక్ అభివృద్ధి నిధులతో ఏడున్నర లక్షల కేటాయించి చిల్డ్రన్స్ ప్లే ఏరియాను ఏర్పాటు చేశారు. అందమైన నిర్మాణాలు, ఆకట్టుకునే గార్డెన్ తో హాలును ఏర్పాటు చేసి పర్యాటకులకు ఆహ్లాదాన్ని కలిగించేలా ఎన్నో అడ్వెంచర్ గేమ్స్ ఏర్పాటు చేశారు. ఇందు కోసం ఐదుగురు సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకున్నారు. పర్యాటకులు ఆకర్షిస్తూ ఆదాయం పెంచుకునేందుకు పెద్దలకు 30 రూపాయలు పిల్లలకు 20 రూపాయలు టికెట్ ను సైతం ఏర్పాటు చేశారు. కాగా మొదట్లో పర్యాటకులను ఆకర్షించి ఆహ్లాదాన్ని పంచిన లక్నవరం పర్యావరణ కేంద్రం రానురాను అధికారుల నిర్లక్ష్యానికి గురవుతూ వస్తుంది. దీంతో చిల్డ్రన్స్ ప్లే ఏరియా, అడ్వెంచర్ గేమ్స్ పట్టించుకోకపోవడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి.

గత సంవ త్సర కాలంగా పూర్తిగా ఆదాయం నిలిచిపోవడం తో సిబ్బంది వేతనాలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో స్థానికంగా పనిచేస్తున్న సిబ్బంది కుటుం బాలు వేతనాలు రాక దిక్కుతోచని దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇకనైనా ఉన్నతాధికారు లు దృష్టి సారించి సిబ్బంది వేతనాలు అందించాల ని వేడుకుంటున్నారు. కాగా అధికారులు లక్నవరం పర్యావరణ కేంద్రం, డీర్స్ రిహాబిటేషన్ సెంటర్ పై కాస్త ప్రచారం చేస్తే పర్యాటకులను ఆకట్టుకోవడంతోపాటు పూర్తి స్థాయిలో ఆదాయం అందుపుచ్చుకునే అవకాశం ఉంది. అంతేకాక ఇందులో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం వల్ల పర్యాటకులను మరింతగా ఆకర్షించే అవకాశం ఉందని స్థానికులు వివరించారు. బుస్సాపురం గ్రామం దాటిన తర్వాత లక్నవరం చేరేవరకు మధ్యలో ఎటువంటి తినుబండారాలు, మంచినీళ్లు అందే సౌకర్యం లేదని లక్నవరం పర్యావరణ కేంద్రంలో అధికారులు స్టాల్స్ ఏర్పాటు చేస్తే అటు పర్యాటకులకు ఇటు స్థానికులకు మేలు జరుగుతుందని స్థానిక గ్రామస్తులు తెలుపుతున్నారు. కాగా గత సంవత్సర కాలంగా నిధుల కొరత వల్ల డిర్స్ రిహాబిటేషన్ లో ఉన్న సుమారు 40 జింకలకు ఫీడింగ్, అత్యవసర వైద్య సేవలకు స్థానిక అటవీశాఖ అధికారులే సొంతంగా నిధులు సమకూర్చుకుంటూ తాము పెట్టిన నిధులను తిరిగి పొందెందుకు ప్రభుత్వం నుండి వచ్చే నిధుల కోసం ఎదురుచూస్తున్నట్లు సమాచారం. కాగా ఇదే విషయంపై జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో సూర్యప్రతినిధి సంప్రదించగా పెండింగ్లో ఉన్న సిబ్బంది వేతనాలను సకాలంలో అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. లక్నవరం పర్యావరణ కేంద్రంలో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని వివరించారు. ఏది ఏమైనా మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయిలో దృష్టి సార్ ఇస్తే పర్యావరణ కేంద్రం పర్యాటకులతో కళకళలాడటంతో పాటు నిధుల సమస్య దూరం అయ్యే అవకాశాలు ఎంతైనా ఉన్నాయి.










## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆజాద్

**ముగిసిన 30 ఏళ్ల ఆజాద్ అజ్ఞాత జీవితం**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 22 (మేజర్ న్యూస్): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మోద్దులగూడెం గ్రామానికి చెందిన కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం డీజీపీ ఎదుట లొంగిపోయారు. శనివారం మావోయిస్టు పార్టీకి చెందిన 37 మంది అజ్ఞాత మావోయిస్టులు రెడ్డి ఎదుట లొంగిపోగా వారిలో ఆజాద్ ఒకరు. గతంలో పీపుల్స్ వార్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 30 ఏళ్ల క్రితం నక్సలిజం బాట పట్టిన ఆజాద్ పీపుల్స్ వార్ దళ సభ్యులుగా, ఏరియా కమిటీ కమాండర్ గా అంచలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇతనిపై ప్రభుత్వం 20 లక్షల రూపాయల రివార్డు సైతం ప్రకటించింది. మావోయిస్టు పార్టీ ఛత్తీస్గఢ్ తెలంగాణ బార్డర్లో పార్టీ అభ్యర్థి కోసం ఆజాద్ శక్తి వంచన లేకుండా కృషి చేసినట్టు ప్రచారంలో ఉంది. ఏది ఏమైనా తీవ్ర నిర్బంధం నేపథ్యంలో కుటుంబ సభ్యుల పిలుపుమేరకు అనారోగ్య కారణాలతో ఆజాద్ లొంగిపోవడం కుటుంబ సభ్యులకు ఊరటనిచ్చింది.

## డిసిసి నూతన అధ్యక్షురాలుగా డాక్టర్ ఉమామురళినాయక్ నియామకం



మహబూబాబాద్ నవంబర్ 22మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షురాలుగా డాక్టర్ ఉమామురళినాయక్ ను నియమించారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ శనివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేశారు. భూక్య ఉమా మురళి నాయక్ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేస్తూ, క్రియాశీలకంగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు.అంతేకాకుండా గతంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా ఈ ప్రాంత అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆమెకు డిసిసి పీఠం వచ్చిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. పలువురు కాంగ్రెస్ నేతలు హర్షం... నూతన డిసిసి అధ్యక్షురాలుగా కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లాకు తొలి మహిళను అధ్యక్షురాలును నియమించటం హర్షించదగ్గ విషయమన్నారు. కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు, ఎడ్ల రమేష్,గాడిపెల్లి వెంకన్న, భూక్యా శ్రీను, పృద్వి, భాస్కర్, ప్రసాద్,నిమ్మల శ్రీనివాస్,నాళ్ళ నరసింహారావు, పోతురాజు, పద్మం ప్రవీణ్ పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## డిసిసి అధ్యక్షులను ప్రకటించిన అధిష్టానం

సూర్య బ్యూరో ఉమ్మడివరంగల్, నవంబర్ 22, మేజర్ న్యూస్, స్థానిక సంస్థల ఎన్నికల కు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి ఆరు జిల్లాలకు కాంగ్రెస్ అదిష్టానం డిసిసి అధ్యక్షులను ప్రకటించింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో డిసిసి లను ప్రక టిస్తు కాంగ్రెస్ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. హనుమకొండ జిల్లా డిసిసి అధ్యక్షులుగా ఇనగా ల వెంకట్రాంరెడ్డి, వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులుగా మహమ్మద్ అయూబ్, ములుగు జిల్లా డిసిసి అధ్యక్షులుగా పైడాకుల అశోక్, జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులుగా లకావత్ ధనవంతి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా బట్టు కరుణాకర్, మహబూబాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులుగా భూక్య ఉమ ను నియమిస్తూ కేసి వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

## భూపాలపల్లి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా కరుణాకర్



భూపాలపల్లి టౌన్, నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాల పల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు డిగా బట్టు కరుణాకర్ నియమితులయ్యారు. శనివారం కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ అధికారి కంగా అన్ని జిల్లాల డిసిసి అధ్యక్షుల పేర్ల ను ప్రకటించారు. అం దులో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా కరుణాకర్ కు జిల్లా అధ్యక్షులుగా స్థానం దక్కింది. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పనిచేసిన కరుణాకర్ ను జిల్లా అధ్యక్ష పదవి వరించింది. తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉప ఎన్నిక వచ్చినా పోటీ చేసేది కడియం శ్రీహరే

ప్రజలు గెలిపించేది కడియం శ్రీహరినే

పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించిందే కేసీఆర్

వాళ్లు చేస్తే సంసారం ... వేరే వాళ్లు చేస్తే వ్యభిచారమా

స్పీకర్ నిర్ణయం బట్టే తన నిర్ణయం ఉంటుంది

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డికి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ కి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కడియం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 22, మేజర్ న్యూస్, ఒక వేళ ఉప ఎన్నికలు వచ్చినా పోటీ చేసేది కడియం శ్రీహరే ప్రజలు గెలిపించేది కడియం శ్రీహరినే అని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శనివారం ధర్మసాగర్ మండలం ఉనికి చర్ల గ్రామ శివారులో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న యూనిసిటి వెంచర్ అభివృద్ధి , బీటి రోడ్డు నిర్మాణానికి 10 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పనులను ఎంపి కడియం కావ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ పై తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలో ఉన్న రెండు పర్యాయలలో చాలా మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారని అందులో కొంత మందికి మంత్రి పదవులు సైతం కట్టబెట్టారని తెలిపారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సాహించిందే కేసీఆర్ అని ఆరోపించారు. వాళ్లు చేస్తే సంసారం వేరే వాళ్లు చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. స్పీకర్ నిర్ణయం బట్టే తన నిర్ణయం ఉంటుందని కడియం స్పష్టం చేశారు. నవంబర్ 23 లోపు పార్టీ ఫిరాయింపుల ఆరోపణల పై వివరణ ఇవ్వాలని స్పీకర్ నోటీసులు ఇచ్చారని దాని పై మరింత సమయం కావాలని స్పీకర్ ను కలిసి కోరడం జరిగిందన్నారు. దీనిపై స్పీకర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. గత 10 ఏళ్లలో స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం అధికార పార్టీలో ఉండి కూడా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, నియోజకవర్గ అభివృద్ధి కోసమేవ కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నట్లు వెల్లడించారు. అందులో భాగంగా నియోజకవర్గ అభివృద్ధికి 14 కోట్ల నిధులు తీసుకవచ్చినట్లు తెలిపారు. వరంగల్ నగర అభివృద్ధికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అందరి సహకారంతో నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నగర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి తో నిధులు మంజూరు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే నగరానికి ఎయిర్ పోర్ట్, కోచ్ ఫ్యాక్టరి, టెక్స్ టైల్స్ పార్క్, స్పోర్ట్స్ స్కూల్ లతో పాటు నగర అభివృద్ధి , నగర ప్రజల ఎన్నో ఏళ్ల కల అయినటువంటి అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు 4వేల కోట్లు మంజూరు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి , సంక్షేమాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్లుతున్నట్లు తెలిపారు.

**కుడా చైర్మన్ , మున్సిపల్ కమిషనర్ కు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కడియం....**

స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ పరిధిలో కుడా సంస్థ అభివృద్ధి పనులు చేపట్టడం పట్ల నియోజకవర్గ ప్రజల పక్షాన కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి , గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ కు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందనలు తెలిపారు. వెంచర్ వరకు నిర్మిం చే నాలుగు లైన్ బిటి రోడ్డును ఉనికిచర్ల గ్రామం వరకు పొడిగిం చాల ని కోరారు. ఇదే ప్రాంతంలో ఇంటర్నేషనల్ క్రికెట్ రాబోతుందని అన్నారు. బిసిసిఐ ఆధ్వర్యంలో ఏర్పాటు కాబోతున్న క్రికెట్ స్టేడియం తో గణనీ యమైన అభివృద్ధి జరగనుందని తెలిపారు. భవిష్యత్ లో ఈ రహదారిని ఉనికి చర్ల నుండి రాపోకపల్లి , దేవునూరు గుట్టల వరకు నిర్మించనున్నట్లు తెలిపారు. దేవునూరు గుట్టలను ఎకో టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంత ప్రజలు హాలిడే లలో సేద తీరేందుకు ఆక్సిజన్ పార్కులు, ట్రెక్కింగ్, రాత్రి బస చేసేందుకు రిసార్ట్ వంటి సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తు న్నట్లు చెప్పారు. స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# తొర్రూరు పట్టణంలో మెడికల్ మాఫియా

ఫార్మసిస్టులు లేకుండా మందుల విక్రయాలు

ఇష్టం వచ్చిన మందులు విక్రయాలు చేస్తూ ప్రజారోగ్యాన్ని

దెబ్బతీస్తున్న మెడికల్ షాపులు... జాడ లేని డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్

ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలి అని కోరుతున్న స్థానికులు



తొర్రూర్, నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణంలోని పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న మెడికల్ స్టోర్స్ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతూ ఫార్మసిస్టులు లేకుండా వారి ఇష్టానుసారంగా మందుల విక్రయాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్. ప్రజల ప్రాణాలకు హాని చేకూరితే ఎవరు బాధ్యులు అంటూ స్థానికులు నివ్వెర పోతున్నారు. కానీ డ్రగ్ ఇన్స్పెక్టర్ మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో మెడికల్ మాఫియా తో కుమ్మక్కై పనిచేయడం దీనికి కారణం అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫార్మసిస్ట్ లేకుండా మందుల విక్రయం జరుగుతుందనే విషయం తెలిసినా కూడా తూతూ మంత్రంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు డ్రగ్ ఇన్స్పెక్టర్ చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. దీనికి కారణం మెడికల్ షాప్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులతో సంప్రదింపులు జరుపుతూ మామూళ్ల ఇవ్వని షాపులపై తనిఖీలకు ఉసిగొల్పుతున్నారని వదంతులు వినిపిస్తున్నాయి. కానీ స్థానికులు మాత్రం ఇది నిజమే అని అంటున్నారు.వైద్య నియమాల ప్రకారం ఫార్మసిస్టు తప్పనిసరి అయినా కూడా ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ అటు డ్రగ్ ఇన్స్పెక్టర్ ఇటు మెడికల్ స్టోర్స్ పనిచేయడం విశేషం.

**మెడికల్ షాపులకు ఉండవలసిన నిబంధనలు**

డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం ప్రకారం మెడికల్ షాపుల్లో లైసెన్స్ పొందిన రిజిస్టర్డ్ ఫార్మసిస్టు హాజరై ఉండడం తప్పనిసరి. రోగులకు సరైన మందులు ఇవ్వడం, మోతాదు వివరించడం, ప్రిస్క్రిప్షన్ను పరిశీలించడం వంటి బాధ్యతలు ఫార్మసిస్టులపై ఉంటాయి. కానీ తొర్రూరులోని ఈ మెడికల్ స్టోర్స్ లలో ఫార్మసిస్టులు లేకుండా మందులు అమ్మకాలు జరుగుతున్నాయనే విషయం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.



**స్థానిక ప్రజల ఆవేదన**

స్థానికులు మాట్లాడుతూ తొర్రూరు పట్టణ కేంద్రం దినదిన అభివృద్ధి చెందుతున్న సందర్భంగా మెడికల్ షాపులు రోజురోజుకు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న తనిఖీలు తూతూ మంత్రంగా జరగడం ఏంటని స్థానికులఆవేదన వ్యక్తపరుస్తున్నారు. సాధారణ జ్వర మందులు నుంచి యాంటీబయాటిక్స్, హై బీపీ, షుగర్ మందులు సరైన పర్యవేక్షణ లేకుండా ఇస్తే రోగుల ప్రాణాలకు ముప్పు కలిగితే దీనికి బాధ్యులు ఎవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.ఇది ప్రజల ఆరోగ్య భద్రతను సవాలు చేసే పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు.

**డ్రగ్ ఇన్స్పెక్టర్ పై జిల్లా కలెక్టరు చర్య తీసుకోవాలి**

తొర్రూర్ మెడికల్ స్టోర్స్ పై సరైన తనిఖీలు చేపట్టకుండా తన ఇష్టానుసారంగా పనిచేస్తున్న డ్రగ్ ఇన్స్పెక్టర్ పై తక్షణమే విచారణ జరిపి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**ఆరోగ్య నిపుణుల హెచ్చరిక**

ఆరోగ్య నిపుణులు కూడా ఇదే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రిస్క్రిప్షన్ ఆధారంగా ఇచ్చే మందులు తప్పుగా అందితే రోగుల ఆరోగ్య పరిస్థితి మరింత విషమించే అవకాశం ఉంది. ఆ మందుల డోస్ తప్పినా, కౌంటర్ వద్ద ఉన్న అర్హత లేని సిబ్బంది పొరబాటు చేస్తే దాని ఫలితాలు తీవ్రంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ప్రతి మెడికల్ షాప్లో ఫార్మసిస్టు ఉండడం తప్పనిసరి అని స్పష్టం చేస్తున్నారు.ఫార్మసిస్టు లేకుండా నడుస్తున్న మెడికల్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజల ఆరోగ్య భద్రతను విస్మరించరాదని ప్రజలు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.




## మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి

**ఇందిరమ్మ చీరల పంపిణీలో మంత్రి సీతక్క వెల్లడి**

గోవిందరావుపేట, నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. శనివారం మండలంలోని రైతు వేదికలో మండల పరిధి లోని మహిళా సంఘాలకు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం గోవిందరావు పేట మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 283 సంఘాలకు ఇరువై తొమ్మిది కోట్ల ఎనభై ఆరు లక్షల యాభై వేల రూపాయల ఋణాల పంపిణీ చెక్కును మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

**మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు**
**డాక్టర్ అనిల్ సుక్దేవరావు బోండే**
**సర్దార్150 యూనిటీ మార్చ్ ను ప్రారంభించిన**
**మహారాష్ట్ర ఎంపీ, జిల్లా కలెక్టర్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 22,మేజర్ న్యూస్ (సూర్య): ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు అనిల్ సుక్దేవరావు బోండే అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా.ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్,ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్150 ఐక్యత పాదయాత్రను ఎన్టీఆర్ స్టేడియం నుండి కోర్టు సెంటర్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు అనిల్ సుగ్దేరావు బొండే, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, పూలమా






లవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం, విడివిడిగా ఉన్న భారతదేశంలో ఏకతాటిపై నడిపించిన గొప్ప మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన కొనియాడారు. భారతీయులమంతా స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని,పటేల్ అనుసరించిన దృఢ సంకల్పాన్ని నేటి యువతరం వారి అడుగుజాడల్లో నడవాలని, చెడు వ్యసనాలు మరియు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు.అలాగే ఆత్మ నిర్భర్భారత్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మొక్క నాటి నీరు పోసి, జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్, డివైఎస్ఓ, ఓలేటి జ్యోతి డీఐఈఓ మదార్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్,ఎం ఆర్ ఓ రాజేశ్వరరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రభుత్వంచే నామినేట్ చేయబడ్డ మెంబర్స్ సింగారపు సతీష్ , తాడపూర్ణ చందర్, ప్రేమ్ రాయుడు మై భారత్ వాలంటీర్లు, బానోతు వీరన్న నాయక్, బాదావత్ సురేష్ నాయక్, వెల్దండ సురేష్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1500 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన**
**ఎంపీ కడియం కావ్య, వర్దన్నపేట ఎమ్మెల్యే కె ఆర్. నాగరాజు,**
**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

హనుమకొండ, నవంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: మహిళా సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ లోని హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాలులో మహిళా ఉన్నతి –తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి, ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని హసన్ పర్తి, ఐనవోలు మండలాలకు చెందిన చెందిన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఎంపీ కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఇందిరా గాంధీ అంటేనే ఉక్కు మహిళా అని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే సంకల్పంతో మహిళలకు సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ యూనిట్లను మహిళల ద్వారా ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళలకు వెన్నంటి ఉందన్నారు. ఒకప్పుడు మహిళలకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు ఒప్పుకునే పరిస్థితి లేదని, కానీ ఇప్పుడు మహిళా సంఘాలకు రుణాలు ఇస్తామని బ్యాంకులే ముందుకు వస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి రంగంలోనూ మహిళలను ముందుకు తీసుకువచ్చి ఆర్థిక అభివృద్ధి సాధించే విధంగా ప్రభుత్వ పథకాలను





రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్నారని పేర్కొన్నారు. మహిళా సంఘాలను ముందుండి నడిపిస్తే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందనే ఉద్దేశంతో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఆడపడుచులు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. సమావేశంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ౽ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేకున్నప్పటికీ అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పన చేసుకుంటూ ముందుకెళ్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఇటీవల జిల్లాలో వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి ముంపు ప్రజలకు సంక్షేమ పథ కాలను అందించి రైతులను ఆదుకునే ప్రభుత్వం అని, ప్రజల అభివృద్ధికోసం అంకిత భావంతో పనిచేస్తున్న ప్రభుత్వం అన్నారు. తాము నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. మొక్కవోని ధైర్యం తో ఆరు గ్యారెం టీ లను అమలు చేస్తున్నట్టు తెలిపారు. ఆకాశ రంగును నేలకు దించుతూ మహిళలకు నీలి రంగు చీరలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ దిశగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తుందన్నారు. మహిళలకు భూమాత కు ఉన్నంత ఓపిక ఉంటుందన్నారు.కార్యక్రమంలో టీఎస్ కో ఆపరేటీవ్ బ్యాంక్ రాష్ట్ర ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, డీఆర్డీవో మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హసన్ పర్తి, ఐనవోలు మండలాల ఎంపీడీవోలు సుమన వాణి, నర్మద, ఇతర అధికారులు, హసన్ పర్తి, ఐనవోలు మండలాల మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కేటీపిపి మొదటి రెండవ దశలో నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

**బాయిలర్ ట్యూబుల లీకేజీ తో**
**ప్లాంట్ల ను నిలిపివేసిన అధికారులు**

గణపురం రూరల్, నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ శివారు కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు కేటిపిపిలో శనివారం మొదటి దశ 500 రెండవ దశ 600 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తి నిలిచిపోయింది. రెండు ప్లాంట్లలోను బాయిలర్ ట్యూబులు లీకేజీ కావడంతో అధికారులు విద్యుత్ ఉత్పత్తి నిలిపివేశారు. రెండు ప్లాంటలో ఒకేసారి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడంతో అధికారులు వెంటనే రంగంలోకి దిగి బాయిలర్ ట్యూబులకు మరమ్మతులు చేపట్టారు. మొదట రెండవ దశ 600 మెగావాట్ల ప్లాంటు బాయిలర్ ట్యూబ్ లను శనివారం రాత్రి వరకు పూర్తిచేసి సింక్రనైజేషన్ ప్రారంభించనున్నారు. రెండవ దశలో విద్యుత్పత్తి ప్రారంభం కాగానే మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్ కు మరమ్మతులు పూర్తి చేసి ఆదివారం సింక్రనైజేషన్ ప్రారంభించనున్నట్లు కేటీపిపి అధికార వర్గాలు తెలిపాయి. ఒకేసారి రెండు ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోవడం మొదటిసారని అధికారులు తెలిపారు. ఆదివారం రాత్రి వరకు రెండు విద్యుత్ ప్లాంట్లలో ఉత్పత్తి పూర్తిస్థాయిలో ప్రారంభమవుతుందని వారు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట



## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : ప్రజా ప్రభుత్వంలో మహిళ సంక్షేమానికి పెద్దపీట వేయడం జరగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్రావు, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి మహిళలకు ఇందిరా శక్తి చీరల పంపిణి కార్యాక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభత్వం అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాం కల్పించడం జరిగిందన్నారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల మయంగా మార్చిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ ఇచ్చిన హామీలను ఒక్కోక్కటిగా అమలు చేస్తుమన్నారు. మ ఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సమన్వయంతో పని చేస్తు అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల మాదిరిగా ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు సోషల్ మీడియాలో తమపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆంధ్ర పాలకులు దోచుకున్నదానికంటే అధికంగా కల్లకుంట్ల కుటుంబం తెలంగాణను దోసేసిందని హరిష్ రావు, వందల కోట్టు సంపాదించారని కల్లకుంట్ల కవిత ఆరోపణలు చేస్తున్నారన్నారు. అధికారం పోయిన కేటీఆర్కు అహంకరం తగ్గలేదని అహంకారంతో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రజలు కేటిఆర్కు తగిన బుద్ధి చె ప్పారన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు ప్రజా ప్రతినిధులుగా పోటీ చేసి రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపలిటి కమీషనర్ సమ్మయ్య, తహశీల్దార్ విజయసాగర్, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు దేవస్థానం చైర్మన్ కమ్మగోని ప్రభాకర్, డైరెక్టర్ కి మానాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మైన సురేష్ పార్టీ మున్సిపలిటి ఇంచార్జీ అనిమిరెడ్డి కృష్ణరెడ్డి బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు మరుపట్ల అరుణసాయికుమార్, నాయకులు, కర్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టపై రోడ్డు నిర్మాణానికి సర్వే

మల్హార్, నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల గ్రామంలోని కోమటికుంట చెరువు కట్టను ఇరిగేషన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం ఇరిగేషన్ హెల్పర్ నార రవి సర్వే చేపట్టారు. గత నెల అక్టోబర్ 4న తాడిచర్ల కాపురం గ్రామాల జెన్కో భూనిర్వాసిత హక్కుల సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు కేసారపు రవి గ్రామ రైతుల పక్షాన జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేయగ జన్కో, ఏఎమ్మార్ సిఎస్ఆర్ నిధులతో కోమటికుంట చెరువు నుండి ఆర్అండ్ఆర్ ప్లాట్ల వరకు రైతులు నడిచే దారికి అభివృద్ధి పనులకై కోమటికుంట చెరువు కట్టపై తార్రోడ్డు లేద సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఇరిగేషన్ అధికారులు సర్వే చేసి ప్రణాళికలు రూపొందించనున్నట్లు నిర్వాసితుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు



కేసారపు రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడిచర్ల గ్రామ రైతు మెరుగు ఆగయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# మొక్కలే మానవ మనునగడకు జీవనాధారం

### మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్



తాడ్వాయి నవంబర్ 22మేజర్ న్యూస్ సూర్య : మొక్కలే మానవ మొనగాడకు జీవనాధారం అని మండల విద్యాశాఖ అధికారి గడ్డి శ్రీనివాస్ అన్నారు.మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఇంద్రా నగర్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు రేణుక ఆధ్వర్యంలో దాదావు 200 వేప చెట్లు పూల మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరము వరకు ప్రతి పాఠశాలలో కిచెన్ గార్డెన్ స్కూల్ గార్డెన్ పూర్తి అయి ఆహ్లాదకారంగా పాఠశాల పరిసరాలు ఉండేలా టార్గెట్ పెట్టుకొని పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులు శ్రవణ్ కృషి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక ,శ్రవణ్ ,శంకర్,వసంత్ రావ్ లక్ష్మయ్య ,సిబ్బంది రమ,రమేష్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో- బేటి పడావో

### బాల్య వివాహ నిర్మూలన పై అవగాహన కార్యక్రమం



కాళేశ్వరం నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశాల మేరకు మహాదేవపూర్ మండలం కాలేశ్వరం ఆశ్రమ పాఠశాలలో డి హెచ్ డబ్ల్యూ, సిహెచ్ఎల్,సఖి సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన గురించి అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు,బాల కార్మికులు, బేటి బచావో బేటి పడావో, ఆడపిల్లల చదువు,రక్షణ,బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత మరియు మహిళల సమస్యలు, 181,1098,1930హెల్ప్లైన్ పైబాలికలకు అవగాహనా కలిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం దాసరి బాలకృష్ణ డిహెచ్ఈడబ్ల్యూ అనూష, మమత , సఖి మాధవి చైల్ హెల్ప్ లైన్ కళావతి , కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్ లను వెనక్కు తీసుకోవాలి: సిఐటియు డిమాండ్

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య): సెంట్రల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) స్టేషన్ ఘనపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపి అనంతరం కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్ నోటిఫికేషన్ ప్రతులను దహనం చేయడం జరిగింది.శవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు జనగాం జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక నిబంధనలను, సంక్షేమాన్ని తుంగలో తొక్కి పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా స్వాతంత్రానికి పూర్వం, అనంతరం కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం వేతనాల కోడ్ (2019), పారిశ్రామిక సంబంధాల కోడ్ (2020) సామాజిక భద్రత కోడ్ (2020) వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల కోడ్ (2020) ఈ నాలుగు కోడ్ లను 21 నవంబర్ 2025 నుండి అమలు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 2020 సంవత్సరం నుండి 2025 జులై 9వ తేదీ వరకు ఐదు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్తంగా అనేక సమ్మెలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు కార్మికలోకం పెద్ద ఎత్తున నిర్వహించిందని పేర్కొన్నారు.




కోట్లాదిమంది కార్మికుల వినతులను కేంద్ర కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం బేకాతరు చేసిందన్నారు. కార్మిక హక్కులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను బిజెపి కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో కార్మికులందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొడెపాక యాకయ్య, సిఐటియు మండల నాయకులు బోసు రాజు, కుంభం రాజు, కొలిపాక వెంకన్న, భూశెట్టి రాంబాబు, ఎడ్ల రాజు, పూర్ణచందర్, చంద్రమౌళి, శ్రీను, భాస్కర్, వినయ్, లింగయ్య, రాజయ్య, విజయ్, కత్తుల రాజు, లింగనబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యమే కళాకారుల ధ్యేయంగా పనిచేయాలి

### ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్

గోవిందరావుపేట, నవంబర్ 22 (మేజర్ న్యూస్ సూర్య): అణగారిన వర్గాల చైతన్య కోసం కళాకారులు కృషి చేయాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ అన్నారు. శనివారం పసర సిపిఎం పార్టీ కార్యాలయంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ములుగు డివిజన్ స్థాయి శిక్షణ తరగతులు గుగ్గిళ్ళ దేవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కల కాసుల కోసం కాదు.కల ప్రజల కోసం ఉపయోగపడాలని





అన్నారు. అనేక ఉద్యమాలు కళారూపాల ద్వారానే ఉద్భవించాయని ఆయన తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం కళ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. కళాకారులు తమ కళారూపాలను అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి నక్క సైదులు, పొదిల్ల చిట్టిబాబు, అంబాల మురళి, ప్రవీణ్, నాగరాజు, కవిత, సువర్ణ. రాజు, చిరంజీవి, కృష్ణ బాబు, దామోదర్, విజయ్ కుమారి, ఐలయ్య, రాజు, రామకృష్ణ, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# గంగదేవిపల్లి సందర్శించిన విద్యార్థులు

గీసుగొండ నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఉత్తమ ఆదర్శ గ్రామమైన గంగదేవిపల్లిలో ఎస్.ఎం.ఆర్ ఎక్స్ లెన్స్ ప్లే వే స్కూల్ 4 – 8 తరగతి చదువుతున్న విద్యార్థులు సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై అధ్యయనం చేశారు.గ్రామంలో ప్యూరిఫైడ్ వాటర్ ,సోలార్ నిర్వహణ తీరును డైరీ ఫార్మ్,డంపింగ్ యార్డ్ లో వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానం గ్రామపంచాయతీ పార్కును,ట్రైనింగ్ సెంటర్లో గల ఫోటో గ్యాలరీలను వీక్షించి వివిధ అంశాలను అడిగి తెలుసుకొన్నారు. జరిగింది. కార్యక్ర మంలో స్కూలు యాజమాన్యం,గ్రామ పంచాయతీ సెక్రెటరీ కడగండ్ల రమ్య,పిఆర్ఎ నిమ్మల శేఖర్,ట్రైనింగ్ మేనేజర్ కూసం రాజమౌళి,పాల్గొన్నారు.






# దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

### ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి

### కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఫాక్స్ చైర్మన్ ఇప్పు మొండయ్య

మల్హార్, నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : దళారులను నమ్మి మోసపో వద్దని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాల ని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, ఫాక్స్ చైర్మన్ ఇప్పు మొండయ్య అన్నారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తాడిచర్ల ఆధ్వర్యంలో కొయ్యూర్యారు,వల్లెంకుంట, ఎడ్లపల్లి, కొండం పేట, గ్రామాలలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి కలిసి పిఎసిఎస్ చైర్మన్ ఇప్పు మొండయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ సన్నాలకు రూ 500 రూపాయల బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుందని దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్, ఎడ్ల నారాయణ, కో ఆప్షన్ మెంబర్ కటకం శ్రీనివాస్ , మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం పోచయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య, ఎస్టీ సెల్ జిల్లా ప్రదాన కార్యదర్శి లకావత్ సవేందర్, తాజా మాజీ సర్పంచ్ రమేష్, మండల వ్యవసాయ అధికారిని బొల్లపెల్లి శ్రీజ, మహిళా అధ్యక్షురాలు కొండ రాజమ్మ, నాయకులు జంగిడి శ్రీనివాస్, చంద్రగిరి అశోక్, సమ్మయ్య, ఏఈఓ అనూష, రైతులు హమాలీలు ,పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వందేమాతరం.. దేశాన్ని రణనినాదంలా నడిపించిన గేయం

### బీజేపీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్

రేగొండ, నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం గేయం కశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ రణనినాదంలా నడిపించిందని బీజేపీ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భగా, శనివారం మండల కేంద్రంలోని ఇందిరమ్మ కూడలి వద్ద వాణి విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులతో సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ పార్లమెంట్ కో–కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ.. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం దేశ స్వాతంత్ర్య సమరానికి దీపస్తంభంలా నిలిచిందని, స్వతంత్ర సమరయోధుల్లో అపార ఆత్మవిశ్వాసా





న్ని నింపిందని తెలిపారు. ఈ గేయ స్ఫూర్తిని భావి తరాలకు తప్పనిసరిగా అందించాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ మాట్లాడుతూ... వందేమాతరం బ్రిటిషర్లను కూడా భయపెట్టిన మాటని, అప్పట్లో ఈ గేయాన్ని పలికినా జైళ్ల పాలవ్వాల్సి వచ్చేదన్నారు. నేటికీ వందేమాతరం ఆలపించినా దేశభక్తి ఉప్పొంగుతూ ఒళ్ళు పులకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతిరెడ్డి, జిల్లా నాయకులు కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తూర్పాటి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్, మండల నాయకులు మేకల సాంబరెడ్డి, బూత్ అధ్యక్షుడు దొంగల కుమారస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ గ్రౌండ్ లోని పైపు లలో పేరుకు పోయిన చెత్త ను తొలగించాలి





## నగర మేయర్ గుండు సుధారాణి
## వరంగల్ డి మార్ట్ వద్ద చెత్త తొలగింపు పరిశీలన
## పోచమ్మ మైదాన్ వద్ద కొనసాగుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించిన మేయర్

వరంగల్ టౌన్, నవంబర్ 22 ,మేజర్ న్యూస్ సూర్య: అండర్ గ్రౌండ్ లోని పైపు లలో పేరుకు పోయిన చెత్త ను తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం వరంగల్ పరిధి డి మార్ట్ ప్రాంతం వద్ద, పోచమ్మ మైదాన్ వద్ద పైప్ లైన్ ఏర్పాటు పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతం గా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ వరంగల్ డీ మార్ట్ ప్రాంతం లో అండర్ గ్రౌండ్ లో ఉన్న పైప్ లలో చెత్త చెదారం పేరుకుపోయి మురికి నీరు బయటకు వెళ్లలేక రోడ్డు మీద డ్రైనేజీ నీరు ప్రవహించడం తన దృష్టికి రావడం జరిగిందని ఇట్టి సమస్యకు పరిష్కారం చూపడానికి వీలుగా ఆ ప్రాంతం లో భూమి లోపల ఉన్న పైప్ లలో పేరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగించి పరిష్కారం చూపడానికి హైదరాబాద్ నుండి బృందాన్ని పిలిపించి యంత్రాల ద్వారా తొలగింపు చేపడతారని తెలిపారు. పైపుల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలగిస్తారని దీని వల్ల భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తవని అండర్ గ్రౌండ్ లో గల పైపుల లో ఉన్న చెత్త ను తొలగించడానికి వరంగల్ ప్రాంతం లో దశల వారీగా చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని మేయర్ అన్నారు.దేశాయి పేట ఫిల్టర్ బెడ్ నుండి పోచమ్మ మైదాన్ ప్రాంతం లో తరచుగా లీకేజీ లు ఏర్పడడానికి 1950 సంవత్సరం లో వేసిన పైప్ లైన్ కారణం అని, ఒకచోట లీకేజీ అరికట్టగానే ఇదే ప్రాంతం లో మరో లీకేజీ లు ఏర్పడుతున్నాయని ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి కొత్త పైప్ లైన్ వేయడం జరుగుతుందని అన్నారు. దీని వల్ల ఈ ప్రాంతం లో లీకేజీ ల సమస్య శాశ్వతంగా ప్రిస్కారం అవుతుందన్నారు. కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ ,డిఈ సతీష్, ఏఈ లు హబీబ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు సోషల్ వెల్ఫేర్ విద్యార్థులు




స్టేషన్ ఘనపూర్, నవంబర్ 22,మేజర్ న్యూస్(సూర్య): ఈనెల 20 తేదీన హన్మకొండ ఐడియాల్ స్కూల్ లో టెన్నికాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 9 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ అసోసియేషన్ టెన్నికాయిట్ పోటీలలో స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పల్లగుట్ట క్రాస్ వద్ద గల సాంఘిక సంక్షేమగురుకుల పాఠశాల/ కలశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సీహెచ్ పవన్ రాష్ట్ర స్థాయి లో మొదటి స్థానం అలాగే 10 వతరగతి చదువుతున్న ఆర్ ప్రణయ్ నాల్గవ స్థానం పొంది జాతీయ స్థాయికి ఎంపికయ్యారని కలశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ రవీందర్ శనివారం తెలిపారు.వీరు ఈనెల 26 నుండి 30 వరకు జమ్ము అండ్ కాశ్మీర్ లో జరిగే జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలలో పాల్గొంటారని కలశాల ఫిజికల్ డైరెక్టర్ గుంటి శ్రీనివాస్, పీఈటి లక్ష్మన్, కోచ్ ప్రవీణ్ తెలిపారు.జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ జయేందర్, హౌస్ మాస్టర్స్ చారి సైదాబాబు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర, బృందం, ఉమ్మడి జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ బాధ్యులు రాజ్ కుమార్, శ్యామ్ , జోహర్ లు విద్యార్థులను అభినందించారు.



# నల్లబెల్లిలో పేరుకుపోయిన మౌళిక సమస్యలు పరిష్కరించాలి

### సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి
### అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి మెమోరాండం

నల్లబెల్లి, నవంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లిలో పేరుకుపోయిన మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి సంతకాల సేకరణతో కూడిన మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ నల్లబెల్లి లో పేరుకుపోయిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. త్వరలో సంత ,విద్యుత్ స్తంభాల సమస్యలను మొదట పరిష్కరిస్తానని స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం మెయిన్ రోడ్డుకు పొడవున డ్రైనేజ్ సిస్టం డ్రైనేజీ తో కూడిన అంతర్గత సిసి రోడ్లు, సెంట్రల్ లైటింగ్ సిస్టం, ప్రభుత్వ కార్యాలలో గ్రౌండ్ సిసి, స్మశానవాటికలో నీటి సౌకర్యం లాంటి సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాజకీయాల కతీతంగా గ్రామంలో ముఖ్యమైన మౌలిక సమస్యల పరిష్కారానికి గ్రామంలోని అన్ని పార్టీల నాయకులు, సామాజిక ప్రజాసంఘాల నాయకులు, గ్రామముఖ్యులు సంతకాల సేకరణకు తోడ్పడినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై రాజకీయాలకతీతంగా ఐక్యతతో ముందుకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో అణగారిన వర్గాల ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, బీసీ హక్కుల సాధన సమితి, కాంగ్రెస్ మండల నాయకులు కోల లింగయ్య, వైనాల వీరస్వామి, బత్తిని మల్లయ్య ,టీవీ వి వి జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పాల్గొన్నారు.

# వందేమాతరం @ 150 వసంతాలు

### సామూహికంగా పాడిన విద్యార్థులు, యువత



ములుగు, నవంబర్ 22, మేజర్ న్యూస్ సూర్య: వందేమాతరం స్వాంతంత్ర్య సమరయోధులకు ఏకతా మంత్రంగా ఉపయోగపడిందని, అలాంటి గేయాన్ని బంకించంద్ర ఛటర్జీ రాసి ప్రజల్లో ఉత్తేజాన్ని నింపడం గర్వంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. వందేమాతర 150ఏళ్ల ఉత్సవాల్లో భాగంగా శనివారం కన్వీనర్ జాడి వెంకట్ ఆధ్వర్యంలో ములుగులోని ప్రధాన కూడలిలో విద్యార్థులు, యువకులు సామూహిక వందేమాతర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. బ్రిటీషర్ల గుండెల్లో గుణపాలు దించిన భారతీయులకు ఐక్యతా మంత్రంగా పనిచేసిన వందేమాతర గీతం 150వసంతరాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమన్నారు. కవుల కలాల్లో నుంచి వచ్చే గీతాలు, గేయాలు, పద్యాలు, కవితలు లక్షలాది మెదళ్లను కదిలిస్తాయన్నారు. స్ఫూర్తిని రగిలించిన వందేమాతర గీతం దేశభక్తి భావాలకు పునాది అని, భూమి ఉన్నంత కాలం ఈ గీతం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీర కృష్ణవేణి నాయక్, భూక్య జవహర్ లాల్, జిల్లా కార్యదర్శి నగరపు రమేష్, ఉత్సవ కో-కన్వీనర్లు బైకాని మహేందర్, అల్లే శోభన్, గుగులోతు స్వరూప, జినుకల కృష్ణాకర్ రావు, చందా జ్యోతి, రాయంచు నాగరాజు, విశ్వనాథ్, సుధాకర్ రెడ్డి, జాడి రామరాజు, వాసుదేవ రెడ్డి, పల్ల బుచ్చయ్య, రవిరెడ్డి, సిద్దబోయిన సురేందర్, వావిలాల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలిసేలా ఏర్పాట్లు

## మేడారం జాతర పనులను యజ్ఞంలా చేపట్టాలి

## నాణ్యతా ప్రమా ణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క



తాడ్వాయి నవంబర్ 22మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి తెలిసేలా ఏర్పాట్లు,మేడారం జాతర పనులను యజ్ఞంలా చేపట్టాలని,గిరిజన సంప్రదాయాలను ఉట్టి పడేలా ఉండాలని, నాణ్యతా ప్రమా ణాలు పాటించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలనిరాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం



ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం లోని సమ్మక్క సారలమ్మ తల్లులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐ టి డి ఏ పి ఓ చిత్ర మిశ్రా లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం దేవాలయం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో మంత్రి సీతక్క, కలెక్టర్, పి.ఓ. తో కలిసి నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పి. ఆర్., ట్రైబల్ వెల్ఫేర్, ఆర్టీసీ, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇర్రిగేషన్, విద్యుత్, టూరిజం, ఫారెస్ట్, అధికారులతో మేడారం జాతర పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు.అంతకుముందు మేడారంలోని గిరిజన మ్యూజియం, మిషన్ భగీరథ ఓ హెచ్ ఆర్ ఎస్ వాటర్ ట్యాంకులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మల్లంపల్లి, కటాక్షపూర్ జాతీయ రహదారి మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మంగపేట బస్టాండ్ నిర్మాణ పనులు డిసెంబర్ 20 లోగా పూర్తి చేయాలని అన్నారు. మహాజాతరకు ముందు వనదేవతలను దర్శించుకోవడానికి భక్తులు తరలివస్తున్న క్రమంలో వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తవద్దని అన్నారు. మహా జాతరను విజవంతం చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని అన్నారు. సమ్మక్క- సారలమ్మల కీర్తి ప్రతిష్టలను ప్రపంచ వ్యాప్తం గా తెలిసే విధంగా ఏర్పాట్లు ఉండాలని సూచించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని అన్నారు. అదనపు లేబర్, యంత్రాలు, నిపుణులను సమకూర్చుకొని నిర్ణీత సమయానికి పనులన్నీ పూర్తి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,ఏపిఓ వసంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# తాటికొండకు ఎక్స్ ప్రెస్ ఫీడర్ ప్రారంభిస్తాం

## విద్యుత్ శాఖ ఏఈ పి.శంకర్

స్టేషన్ ఘనపూర్,నవంబర్22,మేజర్ న్యూస్(సూర్య):స్టేషన్ ఘనపూర్ టౌన్ పరిధిలోని తాటికొండ గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ పగిడిముంతల శంకర్ ఆధ్వర్యంలో శనివారం రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ భూముల్లో రైతులకు విద్యుత్ సరఫరాలో ఉన్న సమస్యలను తెలుసుకొని యుద్ధప్రాతిపదికన పనులు నిర్వహించారు .ఈసం దర్భంగా ఏఈ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతీ వారం ఒక గ్రామంలో వ్యవసాయ క్షేత్రాల్లో రైతు పొలంబాట కార్యక్రమం నిర్వహించి రైతుల సమస్యలు సాధ్యమైనంత వరకూ అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామని చెప్పారు.అందులో భాగంగా తాటికొండలో ఇప్పటివరకు వదులుగా ఉన్న విద్యుత్ తీగలను గుర్తించి 11కేవి లైన్లో40, ఎల్టీ లైన్లో 12మధ్యస్థ స్థంబాలను నాటించి ప్రమాదాలను నివారించామని తెలిపారు. అదనంగా 30స్థంబాలు నాటించే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.విపత్కర పరిస్థితుల్లో బ్రేక్డౌన్ల సత్వర పరిష్కారం కోసం 11కేవి లైన్లో పన్నెండు అలాగే సింగిల్ పేస్ నియంత్రికల వద్ద మూడు (ఆన్ఆఫ్ సిస్టమ్) ఏబిస్విచ్ లను భిగించామన్నారు.అంతేకాకుండా వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధం లేకుండా,గ్రామంలోని నివాస, వాణిజ్య సముదాయాలకు ప్రత్యేకంగా ఎక్స్ ప్రెస్ ఫీడర్ ప్రారంభించడానికి సామాగ్రి సిద్ధంగా ఉందని త్వరలో కాంట్రాక్టర్ కు పనులు అప్పగించి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రామ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తామని చెప్పారు.వినియోగదారులు బకాయిలు లేకుండా విద్యుత్ బిల్లులు సక్రమంగా చెల్లించాలని,భద్రతా సూత్రాలను పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని కోరారు.ఈకార్యక్రమంలో తాటికొండ లైన్మెన్ సురేందర్ రెడ్డి,అన్మ్యాండ్ వర్కర్ యార రాజేందర్, రైతులు నర్రెంగల చేరాలు,నాగరాజు,సాంబరాజు,పుట్ట ఉప్పలయ్య,ఉబ్బని జన్నయ్య,పండుగ అశోక్, నూనెముంతల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయం అభివృద్ధికి సహకరించాలి

మహబూబాబాద్ నవంబర్ 22మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయం అభివృద్ధికి మున్సిపాలిటీ నుండి 2024-25 సం. నకు సంబంధించి గ్రంథాలయం సెస్సు రూ. 10,73,000 లను చెల్లించి గ్రంథాలయం అభివృద్ధికి సహకరించాలని వినియోగదారుల సంక్షేమ మండలి ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కమిషనర్ మహబూబాబాద్ వినియోగదారుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం అనేక దశబ్దాలుగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, నిరుద్యోగులకు, మహిళలకు, వయో వృద్దులకు విజ్ఞాన కేంద్రంగా ఎంతగానో ఉపయోగపడుతున్నదని అన్నారు. ప్రస్తుతం పోటీ పరీక్షల నేపథ్యంలో వందలాది నిరుద్యోగులు ప్రతి



రోజు గ్రంథాలయనికి వచ్చి పరీక్షలకు సన్నద్ధమవుతూ ఉద్యోగాలు పొందుతున్నారని తెలిపారు. పోటీ పరీక్షలకు అనుగుణసంగా ఇంకా సంబంధిత పుస్తకాలు, మ్యాగజైన్స్ అవసరం దృష్ట్యా నిధులు అవసరం ఉన్నందున మున్సిపాలిటీ గంథాలయం సెస్సు బకాయిలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మామిడాల సత్యనారాయణ, కార్యదర్శి షేక్ జానీ తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతానికి 150 ఏళ్లు

# పులకిస్తోన్న భారతదేశం

- లక్షలాది మంది ధేశ భక్తులకు తారక మంత్రం వందేమాతరం
- బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్
- స్వాతంత్ర్య సంగ్రామ రణనినాధం వందేమాతరం
- మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్




లింగాలఘణపురం నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : భారతీయ జనతా పార్టీ లింగాల ఘనపురం మండల అధ్యక్షులు కొండబోయిన సంపత్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు వందేమాతరం 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో సామూహిక వందేమాతరం గీతా ఆలాపన కార్యక్రమంలో భాగంగా లింగాలఘణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి చౌరస్తాలో సామూహిక వందేమాతర గీత ఆలపన పటిచడం జరిగింది. స్వాతంత్ర్య సంగ్రామ రణనినాధం -వందేమాతరం ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ రాష్ట్ర నాయకులు నాగపూరి రాజమౌళి ముఖ్య అతిధిలుగా హాజరై మాట్లాడుతు బంకీంచంద్ర ఛటర్జీ చేతిలో పురుడోసుకున్న వందేమాతరం లక్షలాదిమంది ధేశ భక్తులకు తారక మంత్రం లాగా పనిచేసి స్వాతంత్ర్య సంగ్రామ మహెూద్యమంలో ముందుండి పోరాడే విధంగా స్ఫూర్తిగా నిలిచిందని తెలిపారు. లక్షలాది మంది యువత ధేశ మాత విముక్తి కోసం తమ తన్,మన్,ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించింది అని తెలిపారు. భగత్ సింగ్,చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్ఫూర్తి వంత మైన రణనినాదం వందేమాతరం గేయం ఈ ధేశంలో నివసిస్తున్న ప్రజలుగా మన యొక్క స్ఫూర్తి గీతం, జాతీయ గీతం అయిన వందేమాతరం గీతం ప్రతీ ఒక్కరూ విధిగా ఆలపించి స్వాతంత్ర్య సంగ్రామ మహెూద్యమంలో ధేశ మాత విముక్తి కోసం బలిదానాలు చేసుకున్న అమరవీరులకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిరెడ్డి, సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నల్ల బాబు, కేమిడి నాగరాజ్, మండల ప్రధాన కార్యదర్శి లు సందీప్, గణేష్, నాయకులు ఉపేందర్, నాగరాజ్, కార్తీక్, రవి,సాయి కుమార్,మధు, అనిల్, రాజు,రవీందర్ రెడ్డి, ఆంజనేయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక



కేసముద్రం,నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): గత నెల 23న ఉమ్మడి వరంగల్ జిల్లా ఎస్జీఎఫ్ఐ అండర్ 14,అండర్ 17 ఎంపిక క్రీడోత్సవాలు మహబూబాబాద్ జూనియర్ కళాశాల క్రీడా మైదానం నందు, నిర్వహించగా కేసముద్రం స్టేషన్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రుచిత అండర్ 17 ఇయర్స్ విభాగంలో, అలీనా అండర్ 14 ఇయర్స్ విభాగంలో రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందేల రాజు,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ తెలిపారు. శనివారం హెచ్ఎం బందెల రాజు, ఫిజికల్ డైరెక్టర్ కొమ్ము రాజేందర్ మాట్లాడుతూ.. రుచిత ఈనెల 25, 26 తేదీలలో కరీంనగర్ జిల్లాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించనున్నదని,అలాగే అలినా ఈనెల 28, 29 తేదీలలో మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు తెలిపారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు గంగుల శ్రీనివాస్, ముదిగిరి సదయ్య,నరసింహారెడ్డి, మదన్మోహన్, సురేష్, సిరి శ్రీనివాస్, భద్ర సింగ్,కే శ్రీనివాస్ కుమారస్వామి, సత్యనారాయణ, నాగయ్య,జ్యోతి,లక్ష్మికుమారి,కృష్ణవేణియాదగిరి అభినందించారు.

# ధర్నాను జయప్రదం చేయండి



కేసముద్రం,నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 3 సంవత్సరాల సంబరాలు పేరుతో ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాయం చిన్న చంద్రన్న అన్నారు. శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడంలో విఫలమైనారని అన్నారు. పెన్షన్స్ పెంచకపోవడం, సబ్సిడీ గ్యాస్ అమలు చేయకపోవడం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు. గత సంవత్సరం వరి రైతులకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వటంలో ప్రభుత్వ విఫలమైందన్నారు. 3 సంవత్సరాల సంబరాల పేరుతో ప్రజాధనాన్ని విచ్చల విడిగా ఖర్చు చేయకుండా ఇచ్చిన హామీల అమలు కోసం దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం సిపిఐ ఎంఎల్ మాస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 24న అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాకు పిలుపు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ధర్నా జయప్రదానికి వివిధ వర్గాల ప్రజానీకం పెద్ద ఎత్తున హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు ఆవుల కట్టయ, మండల నాయకులు పెరుమాండ్ల జానకి రాములు, పి వై ఎల్ జిల్లా నాయకులు జంపాల రాము తో పాటు పుల్లయ్య, సుధాకర్, రాములు, బాలు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ ఓటర్ల జాబితా సవరణల పై సలహాలు సూచనలు



లింగాలఘణపురం నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నెల్లుట్ల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నెల్లుట్ల గ్రామ ఓటర్ల జాబితా సవరణ నిమిత్తం ఓటర్ లిస్ట్ చెక్ చేసి పంచాయతీ కార్యదర్శి గారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల రాహుల్, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు జనోతుల సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్ల లక్ష్మయ్య, సతీష్, నల్ల కుమార్, జగ్గం అశోక్,నల్ల కమలాకర్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



ఆత్మకూరు నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో మోటం సాంబయ్య కుమారుడు శ్రీకాంత్- పుష్పలత దంపతులను ఆశీర్వదించిన వారిలో మాజీ రైతు కోఆర్డినేటర్ భాష బోయిన సాగర్, మాజీ నీటి సంఘాల చైర్మన్ భాష బోయిన సదానందం, ముదిరాజ్ సంఘం పెద్దమనిషి భయ్యా సుధాకర్ , మత్స్యకారుల సంఘం ఉపాధ్యక్షులు బయ్య శ్రీనివాస్, డాక్టర్ పైడి గుండె బోయిన రవి బస్, కోకిల చక్రపాణి, పెరుమాండ్ల శ్రీనివాస్ తదితరులు మోటం శ్రీకాంత్ పుష్పలతల వివాహ మహెూత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ రద్దు చేయాలి

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్




మహబూబాబాద్ నవంబర్ 22మేజర్ న్యూస్ (సూర్య): కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల నిరసనలను పెడచెవిన పెట్టి విడుదల చేసిన లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు.శనివారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సంపద సృష్టించే కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు బిజేపి ప్రభుత్వం తహతహలాడుతుందని విమర్శించారు.గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆందోళనలు నిర్వహిస్తున్న కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా లేబర్ కోడ్ లను అమలు చేయాలని రూల్స్ నిర్ణయించి నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు.అంతేకాకుండా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు లాభాలు మరింత దోచి పెట్టే కుట్ర పూరితమైన చర్యగా ఉందని వెంటనే నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, నాయకులు కోటేశ్వరరావు, శంకర్, బిచ్చా, ఇసూబ్, మంగిలాల్, శ్రీరాములు, షాహిద్, వెంకన్న, యాకన్న, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏలను చెల్లించి పిఆర్సీని వెంటనే ప్రకటించాలి

### - టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ




దంతాలపల్లి,నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయుల పెండింగ్ డీఏలను చెల్లించి,పిఆర్సీని వెంటనే ప్రకటించాలని టిఎస్ యుటిఎఫ్ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ,జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని యుపిఎస్ పాఠశాలలో మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 2023 నాటికి తెలంగాణలో రెండో పిఆర్సీ అమలు చేయాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పీఆర్సీ ఇస్తామని చెప్పి రెండు సంవత్సరాలు దాటిన ఇంకా పిఆర్సీ ఇవ్వకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వైఖరిని అర్థం చేసుకోవాల్సింది ఉంటుందన్నారు.ఇప్పటికే మూడు సంవత్సరాలు దగ్గరకొస్తున్న సందర్భంగా పీఆర్సీని ఇవ్వాలని డిమాండ్ చేశారు.సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్య హక్కు చట్టంలో మార్పు చేసి సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక మినహాయింపు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఉపాధ్యాయులకు ఏ సమస్య వచ్చిన యూటీఎఫ్ సంఘం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉంటుందని, యుటిఎఫ్ సంఘం అభివృద్ధి కొరకు ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకన్న, ప్రధాన కార్యదర్శి వంశీకృష్ణ,ఉపాధ్యక్షులు పార్వతి రాథోడ్, అందె చిరంజీవి, కోశాధికారి విజయ్ కుమార్, మండల బాధ్యులు భవాని,రజిత,లింగయ్య,రవి కుమార్, అనిల్, అనిల్, రమేష్, సుమతి, రమేష్, రజనీకాంత్,రామమూర్తి,శ్రీలత,అశోక్, నరసింహులపేట మండల బాధ్యులు వెంకటేశ్వర్లు, లింగరాజు, మరిపెడ మండల కోశాధికారి యాకయ్య పాల్గొన్నారు.

# "గీతన్నల రణభేరి"బహిరంగ సభను జయప్రదం చేయండి

### - తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు బూడిద గోపి



లింగాలఘణపూర్ నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కల్లుగీత వృత్తిని ఆధునికరించి వృత్తిలో ఉపాధి పెంపొందించాలని కల్లుకు మార్కెట్ సౌకర్యం కల్పించాలని ఈనెల 28వ తేదీన సూర్యపేట పట్టణంలో జరగనున్న "గీతన్న రణభేరి" బహిరంగ సభను కల్లుగీత కార్మికులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని జనగామ జిల్లా అధ్యక్షులు బూడిద గోపి పిలుపునిచ్చారు. లింగాలఘణపురం లోని దీప్తి ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం లింగాలఘణపురం మండల మూడవ మహాసభ మండల అధ్యక్షులు బస్వగాని మహేందర్ అధ్యక్షతన జరిగింది.దీనికి జిల్లా అధ్యక్షులు బూడిది గోపి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడు తూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కల్లుగీత కార్పొరేషన్కు నిధులు కేటాయించి ఆర్థికంగా ఆదుకుంటామని అలాగే పెండింగ్లో ఉన్న గీత కార్మికుల ఎక్స్గ్రేషియోలు విడుదల చేస్తామని కల్లుగీత వృత్తిని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీని జోడించి ఆధునీకరణ చేస్తామని నీరా ప్రాజెక్టు ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు మహిళలకు ఉపాధి కల్పించి తాటి ఉత్పత్తులు ప్రోత్సహిస్తామని అ గీత కార్మికుల సమస్యల పరిష్కారం కావాలి అంటే పోరాటం తప్ప మరో మార్గం లేదని అన్నారు.గీత కార్మికుల పోరాటం ఆందోళన చూసి ప్రభుత్వం ఉన్నత స్థాయి అధికారులతో సమావేశం రెండు రోజుల క్రితం నిర్వహించిందని సమావేశాలకే పరిమితం కాకుండా కల్లుగీత కార్మిక సంఘం లేవనెత్తిన డిమాండ్ల పరిష్కారం కోసం పూను కోవాలని డిమాండ్ చేశారు.ఇంకా ఈసమా వేశంలో జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్ బండపల్లి శంకరయ్య జిల్లా కమిటీ సభ్యులు బైరగోని వెంకటయ్య ప్రసంగించారు. అనంతరం కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది. మండల గౌరవ అధ్యక్షులుగా బెజ్జం ఆంజనేయులు గౌరవ సలహాదారులుగా బోయిని రమేష్ మండల అధ్యక్షులుగా బస్వగాని మహేం దర్ కార్యదర్శి మల్కాపురం శ్రీనివాస్ ఉపాధ్యక్షు లు ధూపటి రాములు బుసిగంపల సమ్మయ్య సహకార దర్శి వడ్లకొండ వెంకటేష్ తీగల రాజు కోశాధికారి దూసరి సత్యనారాయణ సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్ ధూపట్టి రాజు కమిటీ సభ్యులు దొమ్మటరాజు పైడిపల్లి రమేష్ బండి రామనరసయ్య ఎన్నికయ్యారు.ఈ కార్య క్రమంలో ఐలయ్య నరసింహులు రాజు ఎల్ల గౌడ్ యాదగిరి శ్రీను ఆనందం, సతీష్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# ఎన్‌కౌంటర్‌లన్ని ప్రభుత్వం హత్యలే

## - ఆపరేషన్ కగారును నిలివేయాలి
## - సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న




మహబూబాద్ నవంబర్ 22మేజర్ న్యూస్(సూర్య) ప్రజా హక్కుల కోసం అడవి బాట పట్టి ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న మావోయిస్టులపై జరుగుతున్న ఎన్కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలేనని సిపిఐఎంఎల్ న్యూడెమిక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మండల వెంకన్న అన్నారు.శనివారం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ పిలుపు లో భాగంగా బూటకపు ఎన్ కౌంటర్ లను,ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కష్టార్జితం అయినటువంటి కోట్లాది రూపాయల విలువైన ఖనిజ సంపదను మోడీకి అత్యంత సహచరులలైన కార్పోరేట్ శక్తులు అంబానీ,అదానీ లాంటి వాళ్లకు దోచిపెట్టడంలో భాగమే అమిత్ షా నాయకత్వంలో ఆదివాసీలను, మావోయి స్టులను పట్టుకొని కాల్చి చంపుతున్నారని ఆరోపించారు.ఇది దేశ,ప్రజా ద్రోహమని,వెంటనే మనుషులను చంపే ఆపరేషన్ కగార్ ను, బూటకపు ఎన్ కౌంటర్ లను ఆపివేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రజా ఫంట్ బాధ్యులు కిషన్ నాయక్ మాట్లాడుతూ,ఆదివాసీ బిడ్డలను,మావోయిస్టులను పట్టుకొని కాల్చి చంపుతున్న పరిస్థితులలో అడవిలో పక్షులు,జంతు జీవరాశులు దుక్కిస్తున్నాయని,మోడీ ,అమిత్ షా లకు మాత్రం ఏ కోశానా మానవత్వం లేకుండా మారణకాండ ను కొనసాగించడం,దుర్మార్గమైన చర్య అని అన్నారు.మోడీ, అమిత్ షా లు అప్రజాస్వామిక చర్యలను తీవ్రంగా ఖండిస్తూ ముందుకు రావాలని ప్రజలకు,ప్రజాస్వామిక వాదులకు,మేధావులకు విద్యార్థి యువతరానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు లింగన్న,చారి హరీష్ ,డివిజన్ నాయకులు సామ పాపయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు మునిత,యాకాంబ్ర,ముత్తయ్య,సునీత, యాకూబ్ బి భావుసింగ్ శ్రీను షాబుద్దీన్,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# గీతన్నల రణభేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

## - గీతన్నల రణభేరి బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ
## - తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు కారుపోతుల అనిల్ గౌడ్

దంతాలపల్లి,నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) :తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కల్లుగీత వృత్తిని ఆధునికరించి వృత్తిలో ఉపాధి పెంపొందించాలని కల్లుకు మార్కెట్ సౌకర్యం



కల్పించాలని కోరుతూ ఈనెల 28వ సూర్యపేట పట్టణంలో చేపట్టనున్న "గీతన్న రణభేరి" బహిరంగ సభను కల్లుగీత కార్మికులు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కేజీకేఎస్ మండల అధ్యక్షులు కారుపోతుల అనిల్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని ఆగాపేట గ్రామంలో శనివారం గీతన్న రణభేరి సభ పోస్టర్ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని,కల్లుగీత కార్పొరేషన్కు నిధులు కేటాయించి ఆర్థికంగా ఆదుకుంటామని, పెండింగ్లో ఉన్న గీత కార్మికుల ఎక్స్గ్రేషియోలు విడుదల చేస్తామని,కల్లుగీత వృత్తిని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా టెక్నాలజీని జోడించి ఆధునీకరణ చేస్తామని,నీరా ప్రాజెక్టు ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉపాధి కల్పించి తాటి ఉత్పత్తులు ప్రోత్సహిస్తామని, గీత కార్మికుల ఉపాధిని కాపాడుతామని హామీ ఇచ్చారని,హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి గీత కార్మికునికి కాటమయ్య కిట్లు ఇవ్వాలని, అర్హులైన ప్రతి గీత కార్మికునికి పెన్షన్ ఇవ్వాలని, ప్రతి సొసైటీకి భూమిని కేటాయి ంచి అందులో తాటి,ఈత వనాలను పెంచాలని కోరారు. కార్యక్రమంలో కేజీ కేఎస్ నాయకులు గుండ్ల యాకయ్య,కొత్త అంతయ్య, కొత్త కొమురెల్లి, కారుపోతుల జంపయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామపంచాయతీ భవనానికిభూమి పూజ చేసిన తహసిల్దార్

## - మూడు గుంటల భూమిని విరాళంగా ఇచ్చిన దాతలకు ఘన సత్కారం



నెల్లికుదురు నవంబర్,22 మేజర్,న్యూస్(సూర్య) మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవననిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసిల్దార్ చందా నరేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి హాజరై కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.గ్రామపంచాయతీ భవనానికి భూమిని విరాళంగా ఇచ్చిన దాతలకు శాలువాలు కప్పి సత్కరించిన అనంతరం యాదవరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళి నాయక్ ఎంపీ బాలరాం నాయక్ సహకారాలతో ఎన్ఆర్ జీఎస్ నిధుల కింద20 లక్షలు మంజూరయ్యాయని,కానీ భవన నిర్మాణానికి స్థలం లేక ఇన్ని రోజులు ఆగవలసి వచ్చిందనిఅన్నారు గ్రామంలోని పెద్ద రైతులుసొంటి రెడ్డి వెంకట్ రెడ్డి లతమ్మల కుమారులుసొంటి రెడ్డి మల్లారెడ్డి,సొంటి రెడ్డి బుచ్చిరెడ్డి,సొంటి రెడ్డి జనార్దన్ రెడ్డి,సోంటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సొంటి రెడ్డి నారాయణ రెడ్డి లుముందుకు వచ్చి మూడుగుంటల స్థలాన్ని గ్రామపంచాయతీ భవనానిక విరాళంగా అందజేయడంతో పనులు ప్రారంభించినట్లు తెలిపారు.వారి విశాలహృదయానికి గ్రామస్తులందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల పార్టీఅధ్యక్షులు గొల్లపల్లిప్రభాకర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి, గ్రామ జిపిఓ మురళి, మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు, మండల సీనియర్ నాయకులు వల్లబోజు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సొంటి రెడ్డి మల్లారెడ్డి, నిదాన పెల్లి ప్రవీణ్,మట్టవెంకట్ రెడ్డి, పెరుమాండ్ల జగన్, తోట యాకయ్య, జాన్ పాడ్ మంగమ్మ,పాల్గొన్నారు.

# గౌడ సంఘం భవన నిర్మాణ స్థలం పరిశీలన





లింగాలఘణపురం నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : సిరిపురం గ్రామంలో ఎంపీ నిధులతో మంజూరు అయినటువంటి గౌడ సంఘ భవన నిర్మాణం కొరకు స్థలమును ఏఈ తో కలిసి పరిశీలించిన జనగామ జిల్లా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివకుమార్ వారితో పాటుగా మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, బస్వాగని అనిల్ గౌడ్, వేముల కృష్ణారెడ్డి, చిటకోరు సంపత్, దాసరి రాజేష్, బస్వాగని నరేష్ మరియు గౌడ్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 22. మండలంలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,వ్యవసాయ అధికారి రాజు,మండల తహసీల్దార్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు.రైతులు పండించే ధాన్యం మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు.రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని సొసైటీ నిర్వాహకులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్,అన్నపూర్ణ, రామ్మూర్తి,రావి వీరభద్రం, నాని, రాందేని శ్రీను, బాలు,హమాలీ సత్యం, వీరన్న, వెంకన్న పాల్గొన్నారు.

## కామ్రేడ్ భూక్య బావ్ సింగ్‌కు విప్లవ జోహార్లు





బయ్యారం, మేజర్ న్యూస్, సూర్య నవంబర్ 22. కడవరకు కమ్యూనిస్టుగా బ్రతికిన కామ్రేడ్ భూక్య బావ్ సింగ్ విప్లవ జోహార్లు అర్పిస్తున్నామని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు కామ్రేడ్ యాకన్న తెలిపారు.చొక్లతండా గ్రామ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ భూక్య బావ్ సింగ్ సంతాప సభ పార్టీ మండల నాయకులు కామ్రేడ్ రామచంద్రుల మురళి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సంతాప సభలో ముఖ్య వక్తగా హాజరైన కామ్రేడ్ యాకన్న మాట్లాడుతూ తన చిన్నతనం నుండి తన కుటుంబం పూర్తిగా కామ్రేడ్ దొరన్న, ఎర్రమల ఎర్రన్నలతో పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో నిస్వార్ధంగా పాల్గొన్నారని, తన తల్లిదండ్రుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా, బూర్జువా పార్టీలలో చేరకుండా తన చివరి శ్వాస వరకు ఎర్రజెండా నీడలో నిలబడ్డాడని, తన అమరత్వం పార్టీకి, ప్రజలకు తీరని లోటు అని వారు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, పోడు భూములకు పట్టాల కోసం నిర్వహించిన పోరాటాలలో తను భాగస్వామ్యం అయ్యాడని, అటువంటి నికార్సైన కార్యకర్త లేకపోవడం తీరని నష్టమని, వారి ఆశయ సాధనలో పయనించడమే వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని వారు తెలిపారు. కామ్రేడ్ బావ్ సింకు విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి బిక్షం, చింతా వెంకన్న, తోకల వెంకన్న, నేతకాని రాకేష్, దొడ్డి తిరుమలేష్,వీరబోయిన ఐలయ్య, రాందాస్, గుడిబోయిన రమేష్, బిక్షం, మధు, భక్ష, శివ, బాలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మిక హక్కులను హరించే కుట్ర

- సిఐటియు ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన
- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న



పాలకుర్తి నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేయడంవల్ల కార్మికుల హక్కులకు అత్యంత ప్రమాదకరంగా ఉన్న ఆ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు.శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో నోటిఫికేషన్ ఉపసంహరించుకోవాలని ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వేతనాల కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, సామాజిక భద్రత కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం, పని పరిస్థితుల పేరుతో తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను నవంబర్ 21-2025 నుండి అమలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు, దేశ సంపద సృష్టికర్తలుగా ఉన్న కార్మిక వర్గం గత ఐదేళ్లుగా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అనేక రూపాల్లో పోరాటాలు సమ్మెలు నిర్వహించిందని, కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారుల లాభం కోసం కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు వీలు కల్పిస్తుంది అన్నారు. పని గంటలు పెరగడంతో పాటు కార్మికుల జీవితాలు దుర్భరంగా మారిపోతున్నాయి అన్నారు, కార్మికుల కుటుంబాలకు రావలసిన రాయితీలు కోల్పోతారని, లేబర్ కోడ్ ల అమలుకు రూల్స్ నిర్ణయించడంతో యాజమాన్యాల దోపిడీకి అంతులేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు, ఈ క్లిష్ట పరిస్థితుల్లో నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా యావత్ కార్మికులు సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అంబటి సోమయ్య, వెంకన్న, షేర్ సమ్మయ్య, పెండ్లి భాస్కర్, రాచర్ల రాజు, బోడ యాకయ్య, సోమయ్య, జీడి శ్రీను, జి శోభన్, జి విష్ణు, మైబు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

- ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన మృతుల కుటుంబాలను పరామర్శించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య):శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఇటీవల కాలంలో అకాల మరణం చెందిన బొచ్చు రాజయ్య, తనుగుల ప్రభాకర్ ,గట్టు మొగిలి ,నాగెలి ఆనదాం ,బూర నరేష్ ,అన్వర్ ఈ బేగం, వడ్డేపల్లి మహాలక్ష్మి, పలకల లక్ష్మి ,పానకాని అనూష, దోనపాటి విజయ శివారెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందినందున, విషయం తెలుసుకున్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మృతుల కుటుంబాలను పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలపాలన వేసి నివాళులు అర్పించారు. వారికి ఆర్థిక సహాయం అందించి, అకాల మరణానికి కారణాలను తెలుసుకొని , ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమార్, పిఎసిఎస్ డైరెక్టర్ నత్తి సుధాకర్, పొగాకుల సంతోష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి ,మాజీ రైతు కోఆర్డినేటర్ భాషా బోయిన సాగర్, మాజీ ఎంపిటిసి ఎండి అంకుష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంతాలా కేశవరెడ్డి ,మాజీ వార్డ్ నెంబర్ నత్తి రవీందర్, కొమ్ము కుమార స్వామి, పేరుమాన్ల బిక్షపతి ,గ్రామ పార్టీ అధ్యక్షులు పాపని రవీందర్, పేరుమాన్ల దయాకర్, భాషా బోయిన సదానందం ,వంగాల భగవాన్ రెడ్డి ,రేవూరి ప్రవీణ్ రెడ్డి ,కోకిల రవీందర్, కొమ్ము బాబు ,నాగెలి రాజు ,కరివేద మహేందర్ రెడ్డి ,దయ్యాల రమేష్, తదితరులు పాల్గొన్నారు. ధీరుకుళ్ళలో చల్లా పరామర్శ ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో ఇటీవలే మృతిచెందిన పనుల శివ స్వేరో,కిన్నెర సారమ్మ కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు ఉన్నారు.



# నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలి

## సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు




కేసముద్రం,నవంబర్ 22, మేజర్ న్యూస్ (సూర్య): సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో బీజేపీ మోడీ కార్మిక వ్యతిరేక విధానాల పై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం సుదీర్ఘ కాలం పాటు అనేక త్యాగాలు ఆందోళన పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ 8 గంటల పని దినాన్ని 12 గంటలు పెంచి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగ చేసి కార్మిక వర్గాన్ని కట్టుబానిసలుగా మార్చే విధంగా పూనుకుందని అనిపించారు. ఈ లేబర్ కోడ్ లు అమలు వల్ల అసంఘటిత రంగ కార్మికులకు చట్ట పరిధిలో లభించే హక్కులు హరించబడతాయని,అలాగే లేబర్ కోడులలో వేతనాలు అనే పదానికి కొత్త నిర్వచనం ఇచ్చారని, బోనస్ ,ఇంటి అద్దె అలవెన్స్, రవాణా ,వైద్యం మొదలైన ప్రయోజనాలను వేతనాల నిర్వచనం నుంచి మినహాయించారని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాల ద్వారా కార్మికులకు లభిస్తున్న రక్షణ హక్కులు కేంద్రం అమలులోకి తెచ్చిన లేబర్ కోడుల వల్ల ఉద్యోగం భద్రత కరువవుతుందనీ, కార్మికులు సమ్మె చేయాలంటే 60 రోజులు ముందుగా నోటీసు ఇవ్వాలని,మహిళలు అసంఘటిత రంగంలో పని చేసే కార్మికుల నిర్దిష్ట అవసరాలను పట్టించు కునే క్లాజు లు ఏవీ లేబర్ కోడులలో లేవనీ, చిన్న చిన్న సంస్థలలో పనిచేసే వారికి సంబంధించి ప్రత్యేకంగా ఎలాంటి రక్షణ చర్యలు సిఫార్సు చేయలేదనీ, పని ప్రదేశంలో మహిళలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష అసమానతలు వివరించేందుకు లేబర్ కోడు లలో ఎలాంటి చర్యలు లేవనీ, అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ప్రసూతి ప్రయోజనాలు అందే పరిస్థితి లేనందువల్ల కేంద్ర ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో కార్మిక వర్గానికి నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, గతంలో ఉన్న కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని జయరాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమం లో సోమారపు ఎల్లయ్య, సుంచు కొమురయ్య, లింగాడపు యాకయ్య, ఎండి అక్బర్ ,కొంగర కవిత, తేళ్ల సంజీవ ,తాళ్ల వెంకన్న,మోరపాక సత్తమ్మ , వీరన్న, సంపత్ , కృష్ణ ,లక్ష్మి, ప్రభాకర్, రవి , ప్రమోద్ ,శ్రీను పాల్గొన్నారు.

# ఇందిరమ్మ చీరలు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## - ఎమ్మెల్యే కోరం కనకయ్య





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,నవంబర్ 22. బయ్యారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీని కార్యక్రమం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మండల తహశీల్దార్ నాగరాజు,ఎస్ఐ మైబుబి,వెలుగు ఏపిఎం తిరుమల్ సింగ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, పలువురు,ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్బంగా డ్వాక్రా సంఘాల మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారె పెట్టి గౌరవించేందుకు ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. 2034 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. ప్రభుత్వ పథకాల్లో భాగంగా మహిళా సంఘాలకు జీరో వడ్డీ రుణాలు,500 లకే గ్యాస్ సిలిండర్,ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యమే కల్పించామని, చీరల విషయంలో ఎవరూ బాధ పడాల్సిన అవసరం లేదనీ ఇది మన ఆత్మగౌరవం ప్రతి ఆడబిడ్డకు చీర అందుతుందన్నారు. మండలంలో అనారోగ్య కారణాలతో ఉన్నవారికి ప్రభుత్వం నుండి 29 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని మహిళలను కోరారు. ఈ కార్యక్రమంలో మంగీలాల్,లక్ష్మి, బాబా,నర్సయ్య, ఉషోదయ మండల సమైక్య అధ్యక్షురాలు స్వప్న, వెలుగు సీఈఓలు వీరారెడ్డి, అలీ, వర్షిత,డ్వాక్రా గ్రూపు మహిళా సంఘం వివో నేతలు లక్ష్మీ, సునిత, పాల్గొన్నారు.

# నూతన శిలాఫలకాలు, ప్రారంభోత్సవాలు

# అన్ని స్థానిక సంస్థల ఎన్నికల స్టంట్లు

## - బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్

పాలకుర్తి నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం లో నూతన శిలాఫలకలు, ప్రారంభోత్సవాలు అన్ని స్థానిక సంస్థల ఎన్నికల స్టాంట్లు అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ అన్నారు. శనివారం పాలకుర్తి మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నవీన్ మాట్లాడుతూ సొమ్ము ఒకరిది సోకు ఒకరిదిల ఉంది కాంగ్రెస్ నాయకుల పాలన అన్నారు. నిన్న ముత్తరం,వల్మిడి గ్రామంలో ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి చేసిన శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అన్ని బిఆర్ఎస్ హయంలో జరిగిన పనులే అని గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులకు చిత్త శుద్ధి ఉంటే రేవంత్ రెడ్డి తో నాలుగు రోజులకు ఒకసారి ఫోటో దిగడం కాదని,మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో మంజూరు ఐన నిధులను మరియు దయాకర్ రావు ప్రారంభించిన శిలా ఫలకాలను,మళ్ళీ నూతనంగా ప్రారంభించి పాలకుర్తి ప్రజలను మరొక్కసారి మోసం చెయ్యాలనుకోవడం,మీ అమాయకత్వమని ఆయన అన్నారు. ఇప్పటివరకు యశస్విని, ఝాన్సీరెడ్డీలు, పాలకుర్తి నియోజకవర్గానికి,ఎన్ని నిధులు తీసుకొచ్చారో చెప్పాల న్నారు. పాలకుర్తికి కొత్త నిధులు తీసుకొచ్చి శంకుస్థాపనలు చేయాలన్నారు. యూరియా బస్తాల కోసం రైతులు గోసపడుతున్న స్థానిక ఎమ్మెల్యే ఇప్పటివరకు ఎరువుల దుకాణలను తనిఖీ చేసింది లేదు,రైతుల సమస్యలను పట్టించుకున్నది లేదన్నారు. దయాకర్ రావు చేసిన అభివృద్ధి పనులనే, తిరిగి మళ్ళీ స్థానిక ఎమ్మెల్యే,కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు, శంకుస్థాపన చేయడం విడ్డురంగా ఉందన్నారు. కోట్లాది నిధులు తెచ్చి పాలకుర్తి నియోజకవర్గన్ని ఎంతో సర్వంగా సుందరంగా ,తీర్చిదిద్దిన ఘనత ఎర్రబెల్లి దయాకర్ రావు దే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, పాలకుర్తి సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షుడు పాము శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు,నాయకులు,కత్తి సైదులు,గూడ దామోదర్, బానోత్ మహేందర్ నాయక్, దొంతమళ్ళ గణేష్,కోలా నారాయణ,లాకావత్ వెంకట్ నాయక్, బానోత్ సురేష్ నాయక్,ఎండీ రాజ్ మహమ్మద్,పంగ సైదులు సోమన్న యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి



గూడూరు నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : గూడూరు మండల ప్రాథమిక ప్రాథమిక పాఠశాలలో సామాజిక అధ్యయన వేదిక ఆధ్వర్యంలో బీర్సాముండా 150 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు పార్నంది రామయ్య హాజరై మాట్లాడుతూ భారతీయ ఆదివాసి స్వాతంత్ర్య సమరయోధుడు ,జానపద నాయకుడు, ఇతడు ముండ గిరిజన జాతికి చెందినవాడు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్ జార?ండ్ ఆటవిక ప్రాంతంలో బ్రిటిష్ కాలంలో గిరిజన మిలీనేరియన్ ఉద్యమానికి సారాధ్యం వహించాడు. 22 ఏళ్ళ వయసులో 1897లోనే బ్రిటిషర్లపై యుద్ధం ప్రకటించారు. తద్వారా భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడు. ఇతని గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, సామాజిక అధ్యయన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి. పోచలయ్య, అరుణశ్రీ ,జయశ్రీ, విజయ, పద్మ ,యమున, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షుడు సిద్దన రమేష్



చెన్నారావుపేట నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ పరామర్శించారు.. శనివారం ధర్మ తండా లో ధర్మ తండా మాజీ సర్పంచ్ భూక్య బాలు నాయక్ సతీమణి భూక్య మంగమ్మ మరణించారు...విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ?ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, సొసైటీ డైరెక్టర్ మజ్జిక రాంబాబు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య భాస్కర్ నాయక్,మాజీ ఎంపి టిసి రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్,అమృతండా గ్రామ అధ్యక్షుడు అబ్బులు నాయక్,మాజీ సర్పంచ్ మేగ్య నాయక్,నాయకులు బొంత శ్రీను, మాజీ అధ్యక్షుడు శంకర్ నాయక్,మేడి సంతోష్, ఉప్పరి వీరా స్వామి,ఉప్పరి నర్సింహ స్వామి, సిద్ధ క్రాంతి తదితరులు పాల్గొన్నారు..

## శంకుస్థాపన శిలఫలకమే ఇంత అద్భుతమా

**- ఇక చెక్ డ్యామ్ ల నిర్మాణం ఇంకెలా ఉంటదో**

**- పాలకుల పనితీరుపై ప్రజల మండిపాటు**



కొడకండ్ల నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రైతులకు సాగునీటి అవసరాల కోసం కోట్ల రూపాయలతో నిర్మించనున్న చెక్ డ్యాములకు శుక్రవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆయా శాఖల అధికారులతో కలిసి కొడకండ్ల మండలాలలో శంకుస్థాపనలు చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కొడకండ్ల లో నిర్మించిన శంకుస్థాపన శిలాఫలకం శనివారం నాటికే కుప్పకూలిపోగా స్థానిక ప్రజలు రైతులు శంకుస్థాపన శిలాఫలకం ఇంత దృఢంగా నిర్మిస్తే రానున్న రోజుల్లో చెక్ డ్యాములు ఇంకెలా నిర్మిస్తారో అని పాలకుల పనితీరుపై రైతులు ప్రజలు మండిపడుతున్నారు. భూగర్భ జలాల నిల్వ కోసం రైతాంగానికి శాశ్వత ప్రయోజనం కల్పించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలతో నిర్మించే చెక్ డ్యామ్ నిర్మాణ పనులను శంకుస్థాపన శిలాఫలకం లాగానే నాసిరకంగా నాణ్యత లేకుండా నిర్మించి చేతులు దులిపేసుకుంటే ఊరుకునే ప్రసక్తే లేదని రైతులు ప్రజాసంఘాల నాయకులు ప్రజలు మండిపడుతున్నారు.

## రాజ్యాంగ విశిష్టతపై వ్యాసరచన పోటీలు



భీమదేవరపల్లి, నవంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ఎస్ఆర్టీ కళాశాలలో శనివారం ఇంటర్ స్థాయి విద్యార్థులకు "భారత రాజ్యాంగ విశిష్టత" అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వంగర గురుకులం, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, మోడల్ స్కూల్, ఏకేవీఆర్ కాలేజ్, ఎస్ఆర్టీ కళాశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఈ నెల 26న హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి, కోఆర్డినేటర్ ద్యాగల సారయ్యల చేతుల మీదుగా సన్మానించి బహుమతులను ప్రదానం చేయనున్నట్లు పోటీ నిర్వాహకుడు బి. యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎదులాపురం మొగిలి, జేఏసీ నాయకులు దస్తరి ఉమామహేశ్వర్, చుంచు ఐలయ్య, గాండ్ల పద్మ, తాళ్లపల్లి ఆశీర్వాదం, సింధు, కుమారస్వామి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతర గేయాన్ని ఆలపించిన విద్యార్థులు



తరిగొప్పుల నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : దేశభక్తికి ప్రతీక వందేమాతరం మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతరం గేయం150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరిగొప్పుల మండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో తరిగొప్పుల జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల ఆవరణంలో విద్యార్థులచే సామూహిక వందేమాతరం గీతాలపన ఆలపించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్ హాజరై ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా వందేమాతరం యొక్క విశిష్టతను గొప్పతనాన్ని, వివరిస్తూ భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతర గేయం దేశభక్తి ,దేశ ఐక్యతకు ప్రతీక అన్నారు ,వందేమాతరం నినాదం స్వతంత్ర సంగ్రామానికి ఒక ప్రేరణ అన్నారు, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శ్రృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని,ఇంతటి స్ఫూర్తి వంత మైన రణనినాదం వందేమాతరం గేయం అని అన్నారు అలాంటి త్యాగధనులను స్మరించుకోవడం మనం వారికి ఇచ్చే నిజమైన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ జానకి ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, మండల సీనియర్ నాయకులు బండ ప్రసాద్ ఏడెల్లి రాం నరసింహారెడ్డి తలకొక్కుల శ్రీనివాస్ ,కొన్ని రాజు ,చిలువేరి వెంకటేష్, రమేష్ రాజకుమార్, నాగభూషణం ,సాంబరాజు తదితరులు పాల్గొన్నారు

# గౌడ మహాసభలను విజయవంతం చేయాలి

**- మండల అధ్యక్షుడు నర్మేట శేఖర్ గౌడ్**

**- హలో గీతన్న చలో సూర్యాపేట అనే నినాదంతో బయలుదేరుతున్న రాష్ట్ర గౌడ సంఘం**



కొడకండ్ల,నవంబర్ 22మేజర్ న్యూస్ (సూర్య) : ఈ నెల 28,29,30 తేదీలలో సూర్యాపేట జిల్లా కేంద్రం లో రాష్ట్ర స్థాయి గీతన్నల రణభేరి లో భాగంగా జరిగే కల్లు గీత కార్మికుల రాష్ట్ర నాలుగవ మహాసభకు గౌడన్నలు భారీగా తరలిరావాలని కల్లు గీత కార్మికుల మండల అధ్యక్షులు నర్మేట శేఖర్ గౌడ్ అన్నారు. శనివారం కొడకండ్ల మండల కేంద్రంలో గౌడ కమ్యూనిటీ హాల్లో మండల అధ్యక్షులు నర్మేట శేఖర్ గౌడ్ మరియు మండల ప్రధాన కార్యదర్శి పనస శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గీతన్నల రణభేరి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం గౌడ్ లకు గత ఎలక్షన్ లలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గౌడ కులస్తుల డిమాండ్ లను నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల గౌరవ అధ్యక్షులు జలగం సోమయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి బాల్నే వెంకన్న గౌడ్, గోప అధ్యక్షులు దయానంద్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షులు పనస చంద్రమౌళి గౌడ్ , రంగాపురం సొసైటీ అధ్యక్షులు నల్ల మాస సమ్మయ్య గౌడ్ ,ఉపాధ్యక్షులు కత్తి మల్లయ్య గౌడ్, మండల కార్యదర్శి బూరుగు శ్రీనివాస్ గౌడ్ ,నూనె ముంతల సోమ నరసయ్య గౌడ్, దండం పెల్లి సోమయ్య గౌడ్, నూనె ముంతల గోపాల్ గౌడ్ ,దండెంపెల్లి శ్రీనివాస్ గౌడ్, ఐలా వెంకన్న గౌడ్ ,వెంకన్న, మల్లేష్, పరిశరములు వెంకన్న రాజుమరియు కొడకండ్ల మండలం లోని గౌడ కులస్థులు, జిల్లా కమిటీ, మండల కమిటీ, గ్రామాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఎమ్మెల్యే మురళి నాయక్**

కేసముద్రం,నవంబర్ 22: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియం చేసుకోవాలని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మహమూద్ పట్నం, కేసముద్రం,కల్వల గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులందరూ నాణ్యత ప్రమాణాలు పాటించి, తేమశాతం తక్కువగా ఉన్న వరి ధాన్యాన్ని విక్రయానికి తీసుకువచ్చి





ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తెలిపారు. అదేవిధంగా కల్వల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పంటల నమోదు,ఎరువుల కార్డులను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలోమార్కెట్ ఛైర్మన్ గంట సంజీవరెడ్డి, సొసైటీ చైర్మన్ దీకొండ వెంకన్న, సొసైటీ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, కేసముద్రం మండల వ్యవసాయ శాఖ అధికారి బి. వెంకన్న, సొసైటీ డైరెక్టర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

# రెండు సంవత్సరాలుగా వెలుగని సెంటర్ లైటింగ్ సిస్టం

- సెంటర్ లైటింగ్ కోసం పోల్స్ నిలబెట్టారు వెలిగించడంలో విఫలమయ్యారు
- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు
- ధర్మ సమాజ పార్టీ హనుమకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ సలీం పాషా



ఆత్మకూరు నవంబరు 22, మేజర్ న్యూస్ (సూర్య): ధర్మసమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ సలీం పాషా శనివారం ఆత్మకూరు విలేకరులతో మాట్లాడుతూ 163 జాతీయ రహదారి లో సెంటర్ లైటింగ్



వేయడానికి పోల్ లు నిలబెట్టి రెండు సంవత్సరాలుగా వెలిగించడం లో విఫలమయ్యారు. వాహనదారులు ఇబ్బందుల పాలవుతున్నారు .సంబంధిత అధికారులు ఇకనుండి అయినా జాతీయ రహదారి 163 సెంటర్ లైటింగ్ సిస్టం సమయపాలనతో వెలిగించి వాహనదారులకు కష్టాలు తీర్చాలని సలీం పాషా వివరిస్తున్నారు.



# శిలాఫలక మేమో ఇలా?

- మరి రేపు చెక్ డ్యాంల పరిస్థితి ఎలా?
- మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరు రాము





కొడకండ్ల,నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొడకండ్ల మండల కేంద్రంలో రెండుచెక్ డ్యాములు మంజూరు చేయడం జరిగింది. శుక్రవారం రోజున స్థానిక బయన్న వాగు నూతన బ్రిడ్జిపై రెండు చెక్ డాములకు సంబంధించి శిలాఫలకాన్ని ప్రారంభించడం జరిగింది. అట్టి శిలాఫలకం శనివారం కూలిపోవడంతో టిఆర్ఎస్ పార్టీ వాళ్లు చీకట్లో వచ్చి కూల్చారు అని చెబుతున్న స్థానిక మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ అన్నారు. ఆ శిలాఫలకానికి బిఆర్ఎస్ పార్టీ వారికి ఎలాంటి సంబంధం లేదు, అయినా కూడా మండల పార్టీ అధ్యక్షుడికి మతిభ్రమించి బిఆర్ఎస్ వాళ్ళ మీద రుద్దడం మంచిది కాదు అని స్థానిక మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము తీవ్రంగా ఖండించారు. అలాగే మీయొక్క కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు ఎక్కువగా ఉండి ఓర్చుకోలేక మీ నాయకులే కొంతమంది, ఈ శిలాఫలకంపై మా పేర్లు లేవు కదాఅని మిగతా వారి పేర్లు మాత్రమే ఎందుకు అని ఈ పని చేసి ఉంటారు అని మా నమ్మకం. ఈ శిలాఫలకానికి, మాజీ మంత్రి అనుచరులకు గాని ఎలాంటి సంబంధం లేదు అని తెలియజేయడం జరిగింది.

# అల్పాహారం కోసం విరాళం అందజేత

- బిఆర్ఎస్ నాయకుడు గుండె రామనర్సయ్య





దంతాలపల్లి,నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని కుమ్మరికుంట్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంకాలం అల్పాహారం కోసం రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ 58వ జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు గుండె రామనర్సయ్య రు.3 వేల విరాళాన్ని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. విద్యార్థులు సంతోషంతో ప్రవీణ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమములో ఉపాధ్యాయులు,స్వేరో క్రాప్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన ఎన్‌సిసిడే

- ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలి
- స్త్రీలను పెద్దలను గౌరవించాలి చట్టాలను గౌరవించాలి
- ఎంజెపి ప్రిన్సిపాల్ అనిత







ఆత్మకూరు నవంబరు 23, మేజర్ న్యూస్ (సూర్య):శనివారం ఆత్మకూరు మండలం గుడెప్పాడు గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఎన్‌సీసీడే ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ సీ సీ క్యాడేట్స్ చేత పరేడ్ మరియు డ్రిల్ నిర్వహించారు. విద్యార్థులందరి చేత ఎన్ సి సీ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఎన్ సీ సీ విద్యార్థులు దేశభక్తి గీతాలు ,నృత్యాలతో అలరించారు.అనంతరం ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దేశభక్తి కల్గి ఉండాలని,పెద్దలను , స్త్రీలను గౌరవించాలని,చట్టాలను గౌరవించాలని సూచించారు.

# అటవీ భూముల్లో మట్టి తవ్వకాల జోరు

- నిద్రావస్థలో అధికార యంత్రాంగం!





భీమదేవరపల్లి, నవంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్, ముస్తఫాపూర్ శివారు పరిధిలోని ప్రభుత్వ అటవీ భూముల్లో మట్టి తవ్వకాలు నిర్విరామంగా సాగుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముస్తఫాపూర్‌కు చెందిన కొంత మంది స్థానికులు అటవీ ప్రాంతాలు, కొండలు, గుట్టలు, కుంటలు అక్రమంగా పట్టాలు చేయించుకుని, రోడ్డు విస్తరణ పనుల్లో వినియోగిస్తున్న డిబిఎల్ కంపెనీకి భారీగా మట్టిని తరలిస్తున్నట్టు గట్లనర్సింగాపూర్ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి తిరుపతిరావు వెల్లడించారు. సర్వే నెంబర్ 340, 219/ఏ పరిధిలోని అటవీ, ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టా చేయించుకుని, మట్టి వ్యాపారం సాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ అక్రమాలను అడ్డుకోవాలనే ఉద్దేశంతో రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాజా వర్షాలకు మట్టి తవ్వకాల ప్రభావంతో కుంట కట్టలు తెగిపోగా, పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోయారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తిరుపతిరావు తెలిపారు.

## స్ఫూర్తివంతమైన రణనినాదం వందేమాతర గేయం

**- దేశభక్తి ఐక్యత త్యాగం ధైర్యానికి ప్రతీక వందేమాతరం**

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి**





దేవరుప్పుల నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దేశాన్ని ప్రగతి పథంలో నడిపించే నిత్య చైతన్య గేయం వందేమాతర గేయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధాని పిలుపు మేరకు శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో విద్యార్థులు ప్రజలు బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టి సామూహికంగా వందేమాతర గేయం ఆలపించారు. ఈ సందర్భంగా లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటీష్ తెల్లదొరల చేతిలో భంధీ అయిన భరతమాత విముక్తి కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామ మహోద్యమంలో ధేశ భక్తులకు తారక మంత్రంగా పనిచేసిన వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం మన దేశానికే గర్వకారణమని అన్నారు. లక్షలాది మంది యువత ధేశ మాత విముక్తి కోసం తమ తన్, మన్, ధన్ సర్వస్వాన్ని త్యాగం చేయడానికి వందేమాతర గేయం ప్రేరణ కల్పించిందని అన్నారు. భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ వంటి ఎందరో మహానుభావులు వందేమాతరం స్ఫూర్తితో దేశభక్తిని అణువణువునా నింపుకొని భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం తెగించి కొట్లాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను త్రుణ ప్రాయంగా అర్పించారని, ఇంతటి స్ఫూర్తి వంత మైన రణనినాదం వందేమాతర గేయమని అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్ మండల ప్రధాన కార్యదర్శి పన్నీరు రాజు మండల ఉపాధ్యక్షులు భాస్కర్ సీనియర్ నాయకులు గోలి ఉప్పల్ రెడ్డి మండల కేంద్రంలోని వివిధ విద్యాసంస్థలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి ఫంక్షన్ హాల్ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



పాలకుర్తి నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలంలో నిర్మాణంలో ఉన్న ఇందిరా మహిళా శక్తి ఫంక్షన్ హాల్ పనులను జనగామ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) పింకేష్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ ప్రగతి, నాణ్యత, మరియు ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చే సౌకర్యాలపై సమీక్ష నిర్వహిస్తూ, పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహిళలు స్వీయ ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగపడే విధంగా ఈ భవనం రూపకల్పన చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్.డి ఓ యన్ వసంత, స్టేషన్ ఘనపూర్ ఆర్.డి.ఓ డి యస్ వెంకన్న, ఎంపీడీఓ వేదవతి, ఎంపీవో శ్రీనాథ్ రెడ్డి, పాలకుర్తి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు మరియు లైన్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు**




నర్సింహులపేట నవంబర్ 22 సూర్య మేజర్ న్యూస్ అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు. మండల కేంద్రంలోని సిఐటియు మండల కమిటీ సమావేశం ఉస్మాన్ సమ్మెట లలిత కోడి సంపత్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా




సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ కార్మిక వర్గంపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి కోడ్లను తీసుకొచ్చింది దీని కారణంగా కార్మికులకు సమ్మె జీస్యకు పోరాడే హక్కు లను కాపాడుకునే హక్కులను కోల్పోతుందని భవిష్యత్తు లోపల కార్మిక హక్కుల్ని కాపాడుకోవాలంటే సమరశీల పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉందని మండలంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలు నిర్వహించాల్సిందని వారు అన్నారు. అమాలి ఆటో యూనియన్ కు వెల్ఫేర్ బోర్డులో ఏర్పాటు జరగాలని, గ్రామపంచాయతీ ఉద్యోగులకి కనీస వేతనం అమలు కావాలని, అంగన్వాడీలకి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రావాలని, అన్ని రంగాల కార్మికుల హక్కుల్ని కాపాడాలంటే ప్రభుత్వాలపైన పోరాటం నిర్వహించడం తప్ప మరో కాదని వారు అన్నారు. తీసుకొచ్చిన కోళ్లు రద్దయ్యేంతవరకు నిరంతరం కార్మిక వర్గాన్ని చైతన్య పరుస్తూ మండల వ్యాప్త ఉద్యమం అన్ని రంగాలను విస్తరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మిడతపల్లి పుల్లయ్య శ్రావణి సరిత కవిత రమేష్ వెంకన్న రవి దుండి వీరన్న గాదె కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం**

**- నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి**



చెన్నారావుపేట నవంబర్ 22 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, నియోజకవర్గంలో చీరలు పంపిణీ మొట్టమొదట చెన్నారావుపేట మండలంలో ఎంపిక చేసుకున్నామని తెలిపారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అన్నారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు. స్వంత ఇంటి కల సాకారం కోసం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని, నియోజకవర్గంలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్ప స్వాముల ఇబ్బందులపై గురుస్వాముల అసంతృప్తి

జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి నవంబర్ 22 మేజర్ న్యూస్): అయ్యప్ప స్వాములకు సదుపాయాలు మెరుగుపర్చాలని బొల్లం నాగేంద్ర, బైరు వెంకన్న కేరళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శబరిమల యాత్రలో భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతుండటంపై జనగామ జిల్లా అయ్యప్ప గురుస్వాములు బొల్లం నాగేంద్ర మరియు బైరు వెంకటేశ్వర్లు (వెంకన్న) తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. యాత్ర పవిత్రం మరియు ఇబ్బంది పరీక్ష కాదు అని వారు తెలిపారు. భక్తులు 41 రోజుల దీక్ష, నియమాలు, ఉపవాసం, మాలధారణ చేసి స్వామివారి దర్శనానికి వస్తున్నప్పటికీ అక్కడ వారికి తగిన సదుపాయాలు అందటం లేదని గురుస్వాములు ఆవేదన వ్యక్తం చేశారు. శబరిమల యాత్ర ప్రపంచ ప్రఖ్యాతమైంది. కానీ భక్తులకు వసతి, తాగునీరు, విశ్రాంతి స్థలాలు, క్యూ లైన్ నిర్వహణ ఏ విభాగంలోనూ పూర్తి సదుపాయాలు లేవు. యాత్రికులు రాత్రంతా నేలపై నిద్రించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది అని గురుస్వాములు తెలిపారు. శబరిమల సన్నిధానంలోని ప్రభుత్వం నియమించిన సేవాదారుల అయ్యప్ప స్వామీల విషయంలో స్పందన సంతృప్తికరంగా లేదని ఆరోపించడం జరిగింది. భక్తులు అక్కడ సేవా కేంద్రాల వద్ద ఏదైనా ప్రశ్న అడిగినా తగిన సమాధానం ఇవ్వకపోవడంమే కాక భక్తుల విషయంలో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. అలా కాకుండా అయ్యప్ప స్వాముల విషయంలో భక్తిశ్రద్ధలతో మీ వృత్తి ధర్మం పాటించాలనిఅని బొల్లం నాగేంద్ర, బైరు వెంకన్న అన్నారు. పంబా నదిలో స్నానం చేస్తే వైరస్ వచ్చే అవకాశం ఉన్నట్టు వచ్చిన సమాచారం భక్తుల్లో భయాన్ని కలిగించిందని, ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ఆరోగ్య సూచనలు స్పష్టంగా బోర్డుల రూపంలో ఉండాలి. అని వెంకన్న గురుస్వామి తెలిపారు. శబరిమల పంబ నది లో స్నానం ఆచరించే సమయంలో జాగ్రత్తలు పాటించాలి. నీరు ముక్కులోకి వెళ్లకుండా నోస్ క్లిప్ వాడాలని అయ్యప్ప స్వాములకు బైరు వెంకన్న గురుస్వామి తెలియజేయడం జరిగింది. శబరిమల భారతదేశంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక యాత్రల్లో ఒకటి. ప్రతీ సంవత్సరం కోట్లాది మంది వస్తున్నారు. ప్రభుత్వం ఈ యాత్రను కేవలం భద్రత పరంగా కాదు ధార్మికంగా, ఆధ్యాత్మికంగా గౌరవించాలి అని కేరళ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. త్రాగునీరు, టార్చిలైట్, అయ్యప్ప పాదయాత్రలో అవసరానికి వచ్చే మందులు వెంట



తీసుకుని అయ్యప్ప స్వాములు వెళ్లాలని స్వాములకు సూచనలు ఇవ్వడం జరిగింది. చివరగా అయ్యప్ప స్వాములకు శాంతి, భద్రతతో యాత్ర సాగాలని ఆకాంక్షిస్తున్నామని గురుస్వాములు తెలియజేశారు.

## ధరావత్ సీతమ్మ పార్థివదేహానికి నివాళులు

### - కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



దేవరుప్పుల నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని బంజర గ్రామానికి చెందిన ధరావత్ సీతమ్మ మరణించగా పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు శనివారం సీతమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూల మాలవేసి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి అంత్యక్రియలలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. నివాళులు అర్పించిన వారిలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు బంజర గ్రామ శాఖ అధ్యక్షుడు దేవర వీరస్వామి మండల సీనియర్ నాయకులు తోటకూరి పాండు కృష్ణ కాడబోయిన వెంకన్న బోనగిరి యాకస్వామి రామచంద్రు నాయక్ గూగులోత్ నరేందర్ చింత నిఖిల్ కోటిరామ్ గడ్డం పరంధాం దరావత్ హరిసింగ్ యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ



పాలకుర్తి నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలంలో నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీ పింకేష్ కుమార్, ఐ.ఏ.ఎస్. గారు పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు చేనేత చీరలను అందించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం పట్ల ప్రాముఖ్యతనిస్తూ, స్థానిక చేనేత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ఎన్ వసంత, ఘనపూర్ స్టేషన్ ఆర్డీవో డి.ఎస్ వెంకన్న, పాలకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా మంజుల, ఎంపీడీఓ వేదవతి, ఎంపీవో శ్రీనాథ్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

## స్కూటీపై వచ్చి మేకల అపహరణ



దంతాలపల్లి, నవంబర్ 22 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం అంగడి నిర్వహిస్తారు. గత మూడు వారాలుగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వచ్చి మేకల దొంగతనానికి పాల్పడుతున్నట్టు ప్రజలు చర్చించుకుంటున్నారు. శుక్రవారం ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు స్కూటీపై వచ్చి మేకను అపహరించి తీసుకెళ్తుండగా వారిపై పలువురికి అనుమానం వచ్చి వారి ఫోటోలు తీసి పోలీసులకు అందజేశారు. సదరు మేక యజమాని దర్శనాల ఉప్పలమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## ఎమ్మెల్యే కు తెలంగాణ ఉద్యమకారుల వినతిపత్రం



పర్వతగిరి నవంబర్ 22) సూర్య న్యూస్ : వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో ఇంద్ర మహిళ శక్తి చీరల పంపిణీ కార్యక్రమం తదనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజుకు తెలంగాణ ఉద్యమకారుల పోరం తరఫున వినతి పత్రం అందించారు. గత ఎలక్షన్ సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఉద్యమకారుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఉద్యమకారుల సమస్యలను త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ఉద్యమకారుల అందర్నీ కాంగ్రెస్ ప్రభుత్వం కడుపులో పెట్టి చేసుకుంటుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉందని త్వరలో ఉద్యమకారుల సమస్యను పెద్దలకు తెలియజేస్తాని అన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ నాగరాజు, శ్రీనివాస్, గఫార్, గరుగు రాజు, నాగుల రాజు లతో పాటు పాల్గొన్నారు.

## దివ్యాంగ ఉద్యోగులపై చిన్నచూపు

### - దివ్యాంగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్



మంగపేట, నవంబర్ 22, సూర్య (మేజర్ న్యూస్):తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం దివ్యంగ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు అనేక రకాల సదుపాయాలు కల్పిస్తున్న, ములుగు జిల్లా డి డబ్ల్యూడి, డిఈఓ, ఎంఈ ఓ కార్యాలయాల్లో అధికారులు మాత్రం దివ్యంగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికలను వేతలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తనట్టుగా, ఉంటున్నారని దివ్యంగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాసు హాజరై మాట్లాడుతూ ములుగు జిల్లాలో అధికారులకు దివ్యంగ ఉద్యోగులు ఏదైనా సమాచారం కోసం అప్లికేషన్ పెడదామని కార్యాలయాలకు వెళ్తే పట్టికోకపోవడంతో పాటు సరైన సమాధానం చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని అన్నారు. డీ డబ్ల్యూ శాఖలో దివ్యాంగుల శాఖ రాష్ట్ర సమాచారం కోసం స్టేట్ లింకు పెట్టమంటే ఆ శాఖకు చెందిన అధికారులు తుల రవి మరియు నాగేందర్ సమాచారం లేకుండా తప్పించుకునే ధోరణి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి దివ్యంగ, ఉద్యోగ, ఉపాధ్యాయులకు తగిన గుర్తింపు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కోశాధికారి తీగల రజిత, వెంకటేశ్వర్లు, రఘు, నరేందర్ రెడ్డి, వెంకట నరేష్, పటాన్ ఆస్మా బేగం, శశిధర్ రెడ్డి, సుదర్శన్, రమేష్, పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి మండలంలో రిజర్వేషన్ల ప్రకటన

### - 232 వార్డుల్లో రిజర్వేషన్ల కేటాయింపు




భీమదేవరపల్లి, నవంబర్ 22(మేజర్ న్యూస్ సూర్య) : గ్రామ పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం శనివారం జారీ చేసిన జీవోతో సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల విధివిధానాలు ఖరారయ్యాయి. ఈ నేపథ్యంలో భీమదేవరపల్లి మండలంలోని 25 గ్రామాలకు సంబంధించిన రిజర్వేషన్ జాబితాను అధికారులు ప్రకటించారు. మండల వ్యాప్తంగా మొత్తం 232 వార్డులు ఉండగా, అందులో మహిళలకు 100, జనరల్‌కు 132 వార్డులు కేటాయించారు. కులవర్గాల వారీగా రిజర్వేషన్లు ఇలా ఉన్నాయి: ఎస్టీ మహిళ - 06,ఎస్టీ జనరల్- 13, ఎస్సీ మహిళ- 18, ఎస్సీ జనరల్- 22, బీసీ మహిళ- 24, బీసీ జనరల్- 33, అధికారులు ప్రకటించిన వివరాల ప్రకారం మొత్తం రిజర్వ్ అయినవి 52, జనరల్ 64 సర్పంచ్ స్థానాలు ఉన్నట్లు తెలియజేశారు. రిజర్వేషన్ల ప్రకటనతో భీమదేవరపల్లి మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి పెరగనుండగా, ఆశావాహుల మధ్య పోటీ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.